ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
మంగళవారం 7 మే 2024


ట్రయల్ రన్ కోసం దిగిన హెలికాప్టర్

ముమ్మరంగా ప్రధాని మోదీ సభ ఏర్పాట్లు

- హెలికాప్టర్ మొదటి దశ ట్రయల్ రన్ విజయవంతం

కలికిరి, మే 6: కలికిరి సమీపంలోని నగరిపల్లె సీఆర్పీఎఫ్ ప్రధాన ద్వారం ముందు ఈనెల 8వ తేదీ బుధవారం జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సభా వేదిక నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. అదే విధంగా సభా స్థలికి సమీపం లోనే సైనిక్ స్కూల్ దగ్గర మూడు హెలీప్యాడ్‌ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఒక హెలికాప్టర్ ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని దించేందుకు ప్రయత్నించగా, అప్పటికి హెలిప్యాడ్‌ల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో సమీపంలోని సైనిక్ స్కూల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో హెలికాప్టర్‌ను ల్యాండ్ చేశారు. అనంతరం అది అక్కడి నుంచి తిరిగి వెళ్లిపోయింది. మధ్యాహ్నానికి ఒక హెలీప్యాడ్ సిద్ధమైనట్లు సమాచారం పంపడంతో బెంగళూరు నుంచి మరో హెలికాప్టర్ ఇక్కడ ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన హెలికాప్టర్ రెండు గంటల అనంతరం తిరిగి బెంగళూరు వెళ్లిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు టీడీపీ అధినేత నారా చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఈ సభకు హాజరు కానున్న విషయం తెలిసిందే. మంగళవారం నాటికల్లా హెలీప్యాడ్ ప్రాంతంతోపాటు సభా ప్రాంగణమంతా ఎస్పీజీ, ఎస్ఎస్‌జీల అధీనంలోకి వెళ్లనున్నాయి.

భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘ సమావేశం : ప్రధానమంత్రితో పాటు ఇతరం వీవీఐపీలు హాజరు కానున్న బుధవారం నాటి సభకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నారు. రెండు రోజులపాటు ఢిల్లీ నుంచి వచ్చిన ఎస్పీజీ అధికారులు పలు సూచనలు జారీ చేశారు. అవన్నీ ఎంత వరకూ నెరవేరాయన్న అంశాలపై సోమవారం రాత్రి ఏడున్నర వరకూ స్థానిక జేఎన్టీయూ కళాశాలలో పోలీసు అధికారులు సమీక్షించారు. కర్నూలు డీఐజీ విజయారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కడప, సత్యసాయి, అన్నమయ్య, నంద్యాల, కర్నూలు, అనంతపురం తదితర జిల్లాలకు చెందిన 10 మంది ఎస్పీలు హాజరైనట్లు సమాచారం. వీరితో పాటు పెద్ద సంఖ్యలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నట్లు తెలిసింది. అంతేగాకుండా ఇంటిలిజెన్స్, ఎస్‌బీ, స్పెషల్ పోలీసు తదితర విభాగాలకు చెందిన ఎస్పీలు కూడా పాల్గొన్నారు. అన్ని రకాల ఏర్పాట్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని కోణాల నుంచి తీసుకోవలసిన పలు రకాల జాగ్రత్తల గురించి చర్చించినట్లు సమాచారం. మధ్యాహ్నం కలెక్టరు అభిషిక్త్ కిశోర్ ఏర్పాట్లను పరిశీలించారు.

తంబళ్లపల్లెలో గాలివాన బీభత్సం


గాలికి విరిగిపడ్డ చెట్టు

తంబళ్లపల్లె, మే 6: భానుడి ఉగ్రరూపం నుంచి ప్రజల కు కాసింత ఉపశమనం కలిగింది. తంబళ్లపల్లె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం గాలివాన బీభత్సంతో వాతావ రణం చల్లబడింది. సాయంత్రం 6 గంటల నుంచి దాదాపు గంటపాటు ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై గాలివాన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలివాన బీభత్సానికి తంబళ్లపల్లె మండలంలో పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో కరెంటు స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తంబళ్లపల్లె-మదనపల్లె ప్రధాన రహదారి మూడు రోడ్ల కూడలిలో మూడు 11 కేవీ కరెంటు స్తంభాలు కూలిపోయాయి. పలు గ్రామాల్లో మామిడికాయలు రాలిపోయి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తంబళ్లపల్లా..? తాలిబనా?

- ప్రశ్నిస్తే దాడులు .. ఆపై కేసులూ..
- ప్రజలైనా? ప్రతిపక్షాలైనా ఒకటే ట్రీట్‌మెంట్
- అధికార పార్టీ చెప్పుచేతుల్లో పోలీసు వ్యవస్థ
- ఇక్కడ ఐపీసీకి బదులుగా.. వైసీపీ అమలు
- ప్రతిపక్షాలపై లెక్కలేనన్ని హత్యాయత్నం కేసులు




రాళ్ల దాడి నుంచి చంద్రబాబుకు రక్షణ కల్పిస్తున్న ఎస్పీజీ సిబ్బంది (ఫైల్)


అంగళ్లులో చంద్రబాబుపై రాళ్లదాడి చేస్తున్న వైసీపీ మూకలు (ఫైల్).

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): తాలిబాన్.. ప్రపంచవ్యాప్తంగా ఈ పేరు వినగానే.. ఏదో తెలియని వైబ్రేషన్.. విన్నవాళ్ల మనస్సులో ఓ రకమైన కుదుపు.. క్షణకాలం పాటు భయం వెన్నులో పుడుతుంది. దీనికంతటికీ కారణం.. తాలిబాన్‌లోని నియంతృత్వ పాలన. అక్కడ ఎవరికీ హక్కులు ఉండవు. అక్కడ ఉద్యమాలు జరగవు. అసలు తమకు అన్యాయం జరిగింది అని చెప్పుకునే పరిస్థితే ఉండదు. పాలకులు ఏం ఆదేశిస్తే.. దానిని చచ్చినట్లు పాటించాలి.. అక్కడి అరాచకాలు, అన్యాయాలకు కొదవే ఉండదు కాబట్టి.. తాలిబాన్ గురించి ఇలా చెప్పుకుంటూపోతే.. ఎంతైనా ఉంటుంది. ఇప్పుడు అచ్చం అటువంటి పరిస్థితే.. జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గంలోనూ నెలకొని ఉంది. రెండు ప్రాంతాలు మొదటి అక్షరం త తో మొదలైందనో? మరో కారణమో కానీ.. రెండు చోట్లా ప్రజలు పాలకులతో పీడింపబడుతున్నారు. కనీసం గొంతెత్తి ప్రశ్నించలేకున్నారు. అలా కాదని.. ఎవరైనా తెగించి మాట్లాడితే.. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి చెందిన ప్రైవేటు సైన్యం రంగంలోకి దిగిపోతోంది. ఆడ, మగ, ముసలి, పిల్లలు చివరకు నిండు గర్భిణి అనే తేడా లేకుండా.. ప్రజలు, ప్రతిపక్షాలు, స్వపక్షం అనే భేదాలు లేకుండా ఒకే ట్రీట్‌మెంట్ జరుగుతోంది. దీంతో ఇక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తంబళ్లపల్లె నియోజకవర్గం పేరు మారుమోగిపోతోంది.

- గత ఐదేళ్లలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రజలు, ప్రతిపక్షాలు, స్వపక్షాలపై జరిగిన దాడులను ఒకసారి గమనిస్తే.. గత ఏడాది అగస్టులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన కోసం తంబళ్లపల్లె నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కురబలకోట మండలం అంగళ్లులో చంద్రబాబు పర్యటనను వైసీపీ నాయకులు పోలీసుల సహకారంతో అడ్డుకున్నారు. చంద్రబాబుపైన రాళ్లదాడికి తెగపడ్డారు. ఎన్ఎస్‌జీ బలగాల రక్షణలో ఉన్న చంద్రబాబుకే రక్షణ లేకుండా చేశారు. ఈ ఘటనలో పలువురు టీడీపీ నాయకులు గాయపడ్డారు. పోలీసులు చంద్రబాబునాయుడుతో సహా సుమారు 650 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు.
- గత ఏడాది టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జిల్లాలో యువగళం పాదయాత్రను నిర్వహించారు. ఈ యాత్రకు సంఘీభావంగా ములకలచెరువులో మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను వైసీపీ శ్రేణులు అడ్డుకుని రాళ్ల దాడులు చేశాయి. ఈ ఘటనలో పలువురు టీడీపీ నాయకులు గాయపడ్డారు. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో శంకర్‌యాదవ్ బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూడా వైసీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది.
- బి.కొత్తకోటకు చెందిన జడ్డి రామకృష్ణపై, ఆయన ఇంటిపైన గత ఐదేళ్లలో వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డాయి. దాడికి పాల్పడిన ప్రతిసారీ పోలీసులు జడ్డి రామకృష్ణ, అతడి మనుషులపైనే కేసులు నమోదు చేశారు.
- ములకలచెరువు మండలం చౌడసముద్రం సమీపంలో బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డిపై వైసీపీ మద్దతుదారులు దాడి చేసి గాయపరిచారు. ఈ దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.
- బి.కొత్తకోట మండలం కాండ్లమడుగు క్రాస్ వద్ద ఒక కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయి. వీళ్లలో ఒకరు ఎమ్మెల్యే అనుచరులను ఆశ్రయించారు. వీళ్ల దౌర్జన్యంగా భూమిలోకి చొరబడి.. మరొక వర్గంపైకి దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఆలస్యంగా స్పందించిన పోలీసులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అనుచరులపైన కేసు నమోదు చేశారు. రిమాండ్‌కు పంపించారు.
- ప్రతిపక్షాలు మమ్మల్ని ప్రశ్నించినా.. స్వపక్షం ప్రశ్నించినా.. ఒకటే ట్రీట్‌మెంటు ఉంటుందనడానికి నిదర్శనంగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే చెందిన జడ్పీటీసీ సభ్యురాలి భర్త కొండ్రెడ్డిపైనా దాడులు చేశారు. కేసులు పెట్టించారు. జిల్లా బహిష్కరణమే చేయించారు.
- రెండు రోజుల క్రితం ములకలచెరువు మండలం వేపూరికోట పంచాయతీలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి భార్య స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన కళ్యాణి అనే నిండు గర్భిణీ తమ వీధిలో వీధి దీపాలు వెలగడం లేదని, తనకు చిన్నపిల్లలు ఉన్నారని, రాత్రిళ్లు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే భార్యతో ప్రస్తావించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఆమె, ఆమె భర్తపైన దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమెను మదనపల్లె ఆసుపత్రికి తరలించారు ఇంత జరిగిన తర్వాత మళ్లీ వైసీపీ నాయకులు సుమారు 20 వాహనాల్లో ఆ గ్రామానికి వచ్చారు. అయితే పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించేశారు. వెలుగులోకి వచ్చిన కొన్ని సంఘటనలు మాత్రమే ఇవి.. ఇంకా వెలుగులోకి రాని అక్రమాలు, అరాచకాలు ఎన్నో.. నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా.. ప్రైవేటు సైన్యం వెంటనే రంగంలోకి దిగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

లెక్కలేనన్ని కేసులు..

ముల్లు పోయి ఆకు మీద పడ్డా.. ఆకు పోయి ముల్లు మీద పడ్డా.. ఆకుకే బొక్క.. ఇదే సామెతను ఇక్కడి పోలీసులు తూచా పాటిస్తున్నారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీల మీద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయులు దాడి చేసినా అధికార పార్టీ నాయకుల దాడుల నుంచి తప్పించుకునే క్రమంలో బాధితులు తిరగబడినా.. కేసులు మాత్రం సామాన్య ప్రజలు, ప్రతిపక్షనాయకుల మీదే పోలీసులు బనాయిస్తున్నారు. ఏదో చిన్నా..చితకా కేసులు కాకుండా.. ఏకంగా హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వంటి తీవ్ర ఆరోపణలతో కేసులు నమోదు చేస్తున్నారు. అన్నం ఉడికిందో.? లేదో ఒక మెతుకు పట్టుకుని చెప్పేసినట్లు.. అంగళ్లులో జరిగిన ఘటనలో వైసీపీ నాయకులు చంద్రబాబుపైన రాళ్ల దాడి చేసి మళ్లీ ఆయన మీదే హత్యాయత్నం కేసు నమోదు చేయడం ఇందుకు ఉదాహరణ. జడ్‌ప్లస్ కేటగిరీ రక్షణ వలయం ఉండి దేశ వ్యాప్తంగా ప్రముఖ వ్యక్తుల్లో ఒకరైన చంద్రబాబు పరిస్థితే ఇలా ఉంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటో.. ఊహించుకోవచ్చు. ఈ సంఘటనలు చూసిన తర్వాత.. ఎవరినోటి నుంచైనా వచ్చే ఒకే ఒక మాట.. ఇది తంబళ్లపల్లా..? తాలిబనా?


ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి సమక్షంలో వైసీపీ వర్గీయులు చేసిన దాడితో గాయపడి చికిత్స పొందుతున్న నిండు గర్భిణీ

'నిమ్జ్'.. ఇది ప్రభుత్వం చేసిన నిమజ్జనం

- కలికిరిలో 12 వేల ఎకరాల్లో మంజూరైన జాతీయ జోన్
- చేజేతులా వదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- కిరణ్‌కుమార్ రెడ్డి తెచ్చిన భారీ పరిశ్రమల ప్రాజెక్టును చిదిమేసిన ప్రభుత్వం
- వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేల అలసత్వమే కారణమన్న విమర్శలు
- కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే మళ్లీ ప్రాణం

'నిమ్జ్'.. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (ఎన్ఐఎంజడ్). కలికిరి కేంద్రంగా రాయలసీమ మొత్తానికి దక్కిన ఒక అరుదైన భారీ పారిశ్రామికవాడ. మామూలుగా ఏర్పాటు చేసే 'సెజ్'లతో పోలిస్తే ఇది ఐదు రెట్లు పెద్దది. సాధారణ ప్రత్యేక ఆర్థిక మండళ్లు (సెజ్‌లు) 100 నుంచి 2500 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతాయి. రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలో ఇవి నడుస్తాయి. కానీ కొత్తగా 'నిమ్జ్' ఏర్పాటు చేయాలంటే కనీసం 12,500 ఎకరాలుండాలి. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడుస్తుంది. నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మంజూరు చేయించిన ఇంత పెద్ద పారిశ్రామికవాడను వైసీపీ ప్రభుత్వం చేజేతులా చిదిమేసిందన్న అపవాదు మూటగట్టుకుంది. అంతేగాకుండా వరుసగా పదేళ్లు ఎంపీగా ఉండి అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో చక్రం తిప్పిన ఎంపీ మిథున్ రెడ్డికి ఇది అతి పెద్ద ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలింది.





ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న ప్రతిపాదిత 'నిమ్జ్'లో ఒక భాగం

కలికిరి, మే 6: నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (ఎన్ఐఎంజడ్). ఒక అద్భుతమైన పారిశ్రామికవాడ. ఈ ఒక్క జోన్ స్థాపిస్తే చాలని ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కలలుగంటుంది. తమ వంతు ప్రయత్నాలు చేస్తుంది. ఒక సాధారణ 'సెజ్' (ప్రత్యేక ఆర్థిక మండలి- ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీ వంటిది) కంటే నిమ్జ్ ఐదు రెట్లు విస్తృతమైంది. ఆ తరవాత విస్తరించడానికి ఎల్లలు లేనిది కూడా. సెజ్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ, అండదండలతో ఏర్పాటయ్యేది కాగా నిమ్జ్ నేరుగా కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో అంతర్జాతీయ స్థాయి పరిశ్రమల కోసం ఉద్దేశించింది. నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు పన్నెండేళ్ల క్రితం ఈ ప్రాంతంలో నిమ్జ్ పేరు హోరెత్తింది. ఇప్పుడా పేరు వినిపించకుండా చేసింది వైసీపీ ప్రభుత్వం. కలికిరికి దక్కిన ఈ అరుదైన పారిశ్రామికవాడ పూర్వాపరాలిలా ఉన్నాయి. నిమ్జ్ గొడుగు కింద పరిశ్రమలను విస్తృత ప్రాతిపదికన ఏర్పాటు చేసి 2025 నాటికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)ని 25 శాతంకు చేర్చాలన్న లక్ష్యంతో 2011లో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన జాతీయ తయారీ విధానాన్ని (నేషనల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ)ని ప్రకటించింది. దీంతో ప్రతి బహుళార్థక పారిశ్రామికవాడ ద్వారా కనీసం లక్ష ఉద్యోగాలను కల్పించాలనేది మరో లక్ష్యం. దీని ప్రకారం వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో అతి పెద్ద ఆధునిక పారిశ్రామికవాడలను ఏర్పాటు చేయాలనేది ఇందులో ప్రధానమైంది. దీని ప్రకారం రాష్ట్రాల సహకారంతో కనీసం దేశంలో 11 చోట్ల నిమ్జ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించింది. అదే సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న కిరణ్‌కుమార్ రెడ్డి రెండు నిమ్జ్‌లను ప్రతిపాదించారు. ఒకటి సంగారెడ్డి సమీపంలోని జహీరాబాద్, రెండోది ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కలికిరి. ఆ తరువాత రాష్ట్రంలోని ప్రాంతాల వారీ సమతుల్యత కోసం ప్రకాశం జిల్లాకు కూడా అవకాశం కల్పించారు. ఆంధ్రకు ప్రకాశం జిల్లాలో 14,231 ఎకరాలు, రాయలసీమకు కలికిరిలో 12,818 ఎకరాలు, తెలంగాణా జహీరాబాద్‌లో 12,635 ఎకరాల్లో మూడు పారిశ్రామికవాడలను మంజూరు చేస్తూ కేంద్రం పార్లమెంటులో చట్టం కూడా చేసింది. కలికిరి నిమ్జ్ ప్రాజెక్టులోని 12,818 ఎకరాల్లో రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం రూ.11,693 కోట్ల అంచనాతో మంజూరు చేశారు. ఈ సదుపాయాలకు కేంద్రమే నిధులు విడుదల చేస్తుంది. అవసరమైన 12,818 ఎకరాల భూమిని మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలి. విభజిత ఏపీలోని కలికిరి, ప్రకాశం జిల్లా నిమ్జ్ పారిశ్రామికవాడలు అటకెక్కగా తెలంగాణా జహీరాబాద్ ప్రాజెక్టు పూర్తయి దానికి అదనంగా హైదరాబాద్ ఫార్మా సిటీ పేరుతో నిమ్జ్ విస్తరణ వేగంగా జరుగుతోంది. అంతర్జాతీయ కార్ల పరిశ్రమలు హుండాయ్, టెస్లా వంటి వాటి కోసం ఇప్పుడా రాష్ట్రం పోటీలో ఉంది.

కలికిరి 'నిమ్జ్' ప్రాజెక్టు

కలికిరిలో ఏర్పాటు చేయతలపెట్టిన నిమ్జ్‌కు మొత్తం 12,818 ఎకరాల భూమి అవసరమవుతుందని లెక్కేశారు. ఇందులో పరిశ్రమలు స్థాపించడానికి అనువుగా రహదార్లు, నీరు, విద్యుత్ తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు కేంద్రం రూ.11,693 కోట్లు విడుదల చేయడానికి సిద్ధమైంది. ఇందులోనే డొమెస్టిక్ విమానాశ్రయానికి కూడా ప్రతిపాదన ఉంది. భూసేకరణలో సర్వే పనుల కోసం అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వెనువెంటనే రూ.200 కోట్లు విడుదల చేశారు. ఇక ప్రధానమైన భూసేకరణ పనులను స్థానికంగా కిశోర్‌కుమార్ రెడ్డి రెవెన్యూ అధికారుల వెంటబడి ఆరు నెలల్లో అన్నీ సిద్ధం చేయించారు. ఇదంతా సాఫీగా పూర్తయిన అనంతరం రెండో దశలో మరో 12,500 ఎకరాలతో కలకడ, కేవీపల్లె, పీలేరు మండలాల్లో నిమ్జ్‌ను విస్తరించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేశారు. మొత్తం నియోజకవర్గమే ఒక పెద్ద పారిశ్రామిక కారిడార్‌గా రూపొందాలన్నది ప్రధాన లక్ష్యం. బెంగళూరు-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు దీనిని అనుసంధించాలన్నదే అసలు ఉద్దేశం. ప్రస్తుత కలికిరి నిమ్జ్ పారిశ్రామికవాడ మధ్యలో నాలుగు లేన్ల జాతీయ రహదారి, గుంతకల్లు-తిరుపతి రైల్వే లైను వెళ్లడం దీనికి మరింతగా కలిసొచ్చే అంశాలు. అంతేగాకుండా చెన్నై ఓడరేవు, తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు సమీపంలోనే ఉండటం కూడా దీని ఎంపికకు ప్రధాన కారణాలు. నిమ్జ్ భూముల్లోనే హంద్రీ-నీవా ప్రధాన కాలువ ఉండటం కూడా దీనికి కలిసొచ్చింది. దీనికోసం పారిశ్రామికవాడలోనే 400 కేవీ విద్యుత్ స్టేషను కూడా మంజూరైంది. తదనంతరం కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల్లో ఈ 12,818 ఎకరాలు సేకరించడానికి నిర్ణయించారు. భూముల గుర్తింపు పనులు కూడా 2013 నాటికి పూర్తయ్యాయి. రైతులు నష్టపోకుండా ఉదారమైన ధర ఇవ్వడానికి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీలైతే రైతులకు ప్రోత్సాహకంగా ఎకరాకు మరో రూ.లక్ష వంతున సీఎం విచక్షణాధికారం కింద ఇచ్చేందుకు కూడా నిర్ణయించారు. అప్పట్లో అంతా కలిపి సాధారణ మెట్ట భూములకు ఎకరాకు రూ.7 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. మొత్తం భూముల విలువ రూ.900 కోట్లగా అంచనా వేశారు. దీంతో రైతుల్లో కూడా సానుకూలత వ్యక్తమయ్యింది. ఇక భూసేకరణకు మార్గం సుగమం అయ్యేసరికి రాష్ట్రం విడిపోవడం, కొత్త రాష్ట్రం ఏర్పాటు కావడం, ఆ తరువాత ఎన్నికలు రావడంతో అన్నింటికీ ఆటంకం కలిగింది.

అన్నీ అనుకున్నట్లు జరిగుంటే..

అన్నీ సానుకూలంగా జరిగుంటే కేంద్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం 2025 నాటికి కలికిరి నిమ్జ్ లక్షకు పైబడి ఉద్యోగాల కల్పనకు సిద్ధంగా ఉండేది. వందల సంఖ్యలో ఏర్పడే పెద్ద పెద్ద పరిశ్రమలతో రాయలసీమకు అతి పెద్ద ఉపాధి కేంద్రమయ్యేది. ఈ ఐదేళ్ల ఆ దిశగా ప్రయత్నించిన దాఖలాలు లేవు. అన్ని రకాల నిబంధనలను తుంగలో తొక్కి పుంగనూరులో ఆవులపల్లె, నేతిగుట్టపల్లె, తంబళ్లపల్లెలో ముదివేడు సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2600 కోట్లు వృథా చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో కేవలం రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి (ఎకరాకు రూ.10 లక్షల వంతున) 12,818 ఎకరాలు భూమి సేకరించి ఉంటే ఇప్పటికే మంజూరై ఉన్న కలికిరి నిమ్జ్ కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనువుగా 2025కల్లా అందుబాటులోకి వచ్చేది. లక్షల కొద్దీ ఉద్యోగాలు, ఉపాధి కల్పనకు ఢోకా ఉండేది కాదు.

ఇప్పటికీ సజీవంగా ఉన్న కలికిరి 'నిమ్జ్'

పార్లమెంటులో చట్టం ద్వారా మంజూరైనందున కలికిరి నిమ్జ్ ఇప్పటికీ సజీవంగానే ఉంది. దీని ప్రతిపాదిత ప్రాంతంలోనే కలికిరి ఆనుకుని టేకలకోన వద్ద సాధారణ పారిశ్రామివాడ ఏర్పాటు చేయడానికి సేకరించిన వెయ్యి ఎకరాలు ఇప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయి. పార్లమెంటు చట్టబద్ధత పరిధిలో ఉన్న కలికిరి నిమ్జ్ ఏనాటికైనా సాధ్యపడుతుందనే ఆశావహులు చెబుతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో అటు ఎంపీగా కిరణ్‌కుమార్ రెడ్డి, ఇటు ఎమ్మెల్యేగా కిశోర్‌కుమార్ రెడ్డి గెలిచి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే నిమ్జ్ ఏర్పాటు ఆచరణీయమేనని చెబుతున్నారు. ఇప్పటి ధరల ప్రకారం భూసేకరణకు ఎకరాకు సరాసరిన రూ.15 లక్షల వంతున లెక్కేసినా రూ.2 వేల కోట్లతో పూర్తవుతుంది. ఈ నిమ్జ్ ఫలప్రదమయితే మొత్తం రాయలసీమకే ఇది అతి పెద్ద పారిశ్రామిక పెన్నిధిగా మారుతుందని కూడా అంటున్నారు. అయితే వరుసగా పదేళ్లు ఎంపీగా ఉన్న మిథున్ రెడ్డి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ చక్రం తిప్పినా, అదే విధంగా పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చింతల రామచంద్రారెడ్డి దీనిని నిర్లక్ష్యం చేయడం అతి పెద్ద ఫెయిల్యూర్ అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్


రాజంపేటలో పోలింగ్ కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి టౌన్, మే 6: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా జరిగేందుకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ తెలిపారు. సోమవారం ఆయన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పరిశీలనలో భాగంగా రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు అత్యవసర సేవలందించే 33 విభాగాలకు చెందిన వ్యక్తులకు ఎన్నికల కమిషన్ ఓటింగ్ కోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి విషయాన్ని సీరియస్‌గా తీసుకుని విధులు నిర్వహించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. అలాగే ఇంకా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని ఉద్యోగులు, సిబ్బందితో పాటు ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కూడా 7, 8 తేదీల్లో జిల్లా పరిధిలోని ఆయా ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో రెండోరోజు సోమవారం రాజంపేటలో 406 మంది, కోడూరులో 221 మంది, రాయచోటిలో 652 మంది, తంబళ్లపల్లెలో 498 మంది, పీలేరులో 602 మంది, మదనపల్లెలో 701 మంది, జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో 974 మంది చొప్పున మొత్తం 4057 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మోహన్‌రావు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం

- పార్లమెంట్ పరిధిలో రెండు బ్యాలెట్ బాక్స్‌లు
- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 6: రాబోవు ఎన్నికల్లో ఏ ఒక్క సంఘటన జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. జిల్లాలో గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా జిల్లాలో ఇప్పటివరకు 415 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిపై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సర్వీస్ ఓటర్లు 1680 మందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా, హోమ్ ఓటింగ్ ద్వారా 580 మందికి ఓటు వేసే వెసులుబాటును ఇవ్వగలిగామని తెలిపారు. రెండు రోజుల నుంచి ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశం కల్పించామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఏడు సెంటర్ల ద్వారా 14,765 ఓట్లు నమోదైనట్లు వారు తెలిపారు. ఇప్పటికివరకు 83 శాతం మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో వంద శాతం వెబ్‌కాస్టింగ్ ద్వారా ఓటింగ్ చేసే విధానాన్ని తీసుకొచ్చామన్నారు. 1210 పోలింగ్ స్టేషన్‌లలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ చేసే విధానాన్ని తీసుకురావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 169 పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 415 పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మకంగా ఉన్నాయని గుర్తించి 9 కేంద్ర బలగాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నికల కోసం 809 వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చి పోలింగ్‌రోజు ఉపయోగించబోతున్నామని కలెక్టర్ తెలిపారు.

చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం

● టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి.

పుల్లంపేట, మే 6: రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని బోటుమీదపల్లె, దాసరిపల్లె, హరిజనవాడ, అనంత సముద్రం, పెద్దూరు తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మందిరంలో పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు, డ్రిప్ ఇరిగేషన్, విద్యుత్ చార్జీల తగ్గింపు, 50 ఏళ్లకు 4 వేల పింఛన్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కా శిరీష, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు, మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సీనియర్ నాయకుడు నందవరం అజయ్ బాబు, పూల కృష్ణమ నాయుడు, వెంకటసుబ్బయ్య నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, ముద్ద సుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, ఈశ్వర్ నాయుడు, సంజయ్ గాంధీ, కొండేటి రమణ, పద్మాకర్ రెడ్డి జనసేన నాయకులు రమణ, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసులు, మహిళ నాయకురాలు సునంద తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకులకు బ్రహ్మరథం

రైల్వేకోడూరు(రూరల్): మండలంలోని రెడ్డివారిపల్లెలో సోమవారం టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ యువ నాయకులు ముక్కా సాయి వికాష్ రెడ్డి, కూటమి నాయకులకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. బాణసంచా పేలుళ్లు భారీ పూల వర్షంతో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి అక్కడ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, దీపం పథకం క్రింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 1500 రూపాయల ఆర్థిక సాయం, అమ్మఒడి వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఐదు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ఆర్థికంగా అభివృద్ధి చెందినా, గ్రామం మాత్రం ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే రెడ్డివారిపల్లె గ్రామాని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన అభ్యర్థి. అరవ శ్రీధర్‌ను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, మైసూరి వారిపల్లె సర్పంచ్ సంయుక్త, టీడీపీ మైనారిటీ నాయకులు పట్టాన్ మౌలా, యువ నాయకులు సతీష్, ఉమ్మడి కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత చంద్రబాబు

చిట్వేలి: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన నేత చంద్రబాబు అని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి, కోడలు ముక్కా శిరీష రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కే.కందులవారిపల్లిలో మండల అధ్యక్షుడు కేకే చౌదరి, సర్పంచ్ ఏదోటి ధనలక్ష్మి సీనియర్ కందుల గుండయ్య నాయుడు, మండల మాజీ అధ్యక్షుడు ఏదోటి రాజా, నవీన్, సుధీర్, కేజీపీ రెడ్డయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం గ్రామ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో కూటమి నేతలకు భారీ ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇంటింటి ప్రచార నిర్వహించారు. మేనిఫెస్టో అంశాలకు ప్రజలు వివరిస్తూ గాజు గ్లాసు, కమలం గుర్తులకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచ పాలనను ఓటుతో తరిమికొట్టాలన్నారు. రాష్ట్రంలో కూటమికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీలో వణుకు మొదలైందన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కే.కందులవారిపల్లి గ్రామ ప్రజలు, సీనియర్ నాయకులు రమణా యాదవ్, వెంకటేష్ రాజు, పెద్దూరు రాజా, గుత్తి నరసింహ, నాగార్జున, లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున, కట్టా లోకేష్, ప్రవీణ్, మన్మథ, రాజా, బాలకృష్ణ యాదవ్, పెంచలయ్య, అద్భుత్ కుమార్, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు

పెనగలూరు: మండలంలోని నల్లపురెడ్డిపల్లిలో వైసీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డి, సోమవారం టీడీపీ ఇన్‌చార్జ్ రూపానందరెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని తన అనుచర వర్గంతో పార్టీలో చేరారు. అనంతరం అగ్ర నాయకులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ బీజేపీ జిల్లా కార్యదర్శి పోతుగుంట రమేష్ నాయుడు, కట్టా ఆనందనాయుడు, దాసరి దామోదర్ నాయుడు, జెట్టివారిపల్లి మాజీ సర్పంచ్ చిన్నపరెడ్డి, ఓబిలి మాజీ సర్పంచ్‌లు ఎస్.హబీబుల్లా, ఆరీఫ్ బాబు, సిద్దవరం వెంకటేశ్వర రెడ్డి, పార్లమెంట్ ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఎం.యానాదయ్య మండల మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ నాయుడు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: మండలంలోని మంగళంపల్లి, బోటుమీద పల్లెల్లో సోమవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కారూపానందరెడ్డి కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని ఘనంగా స్వాగతించారు. యువనేత పోలిన శివయ్య నాయుడు ఆధ్వర్యంలో ముక్కా వరలక్ష్మి పలువురిని టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా టీడీపీకి తమ గ్రామం కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో వైసీపీని మట్టికరిపించి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపిస్తామన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను, కమలం గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ సర్పంచ్ వెంకటయ్యనాయుడు, మణి, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బోటుమీదపల్లెలో ప్రచారం చేస్తున్న ముక్కా, కూటమి నాయకులు

కూటమి విజయం తథ్యం

రైల్వేకోడూరు(రూరల్): నియోజకవర్గంలో కూటమి విజయం తథ్యమని టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయి వికాష్ రెడ్డి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని యువ నాయకులతో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల్లో కీలకంగా పనిచేస్తున్న యువతకు ఉపాధి కల్పిస్తుందన్నారు. రాబోవు రోజుల్లో యువత రాజకీయల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువతతోనే ప్రచారాలు ముందుకు సాగిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో యువత అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఐదు మండలాల్లో యువతను బలోపేతం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలంట స్థానిక యువకులు పాల్గొన్నారు.



రెడ్డివారిపల్లెలో మేనిఫెస్టోను వివరిస్తున్న ముక్కా రూపానందరెడ్డి



కే. కందులవారి పల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కస్తూరి



నల్లపురెడ్డి పల్లెలో ప్రచారం చేస్తున్న ముక్కా, పంతగాని



నియోజకవర్గ యువతతో ముక్కా సాయివికాస్ రెడ్డి

మండిపల్లి కోసం సుగవాసి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో సుగవాసి రాయుడు, మండిపల్లి రాముడు

రాయచోటిటౌన్, మే 6: రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆయన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి మండల పరిధిలోని బోయపల్లెలో బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకొండ్రాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పనిచేసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండిపల్లి కుటుంబం నీతికి, నిజాయితీకి మారుపేరని, కావున ఆ కుటుంబానికి ఒక్క అవకాశం ఇవ్వాలని, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిస్తే బోయపల్లికి వచ్చి సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. అనంతరం మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వర్షం వచ్చేలా ఉన్నా లెక్కచేయకుండా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి తన వెంట నడిచిన కార్యకర్తలకు, అభి మానులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులతో పాటు గ్రామ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని బి యర్రగుడి, కాపుపల్లె, కాలాడివాండ్లపల్లె, యర్రప్పగారిపల్లె, చెరువుముందర వడ్డెపల్లె, హరినవాడ, మూడిండ్లపల్లె, కొండవాండ్లపల్లెల్లో మండిపల్లె లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారీ అబద్ధాలు చెప్పి శ్రీకాంత్‌రెడ్డి అధికారంలోకి వస్తున్నాడన్నారు. నియోజకవర్గంలో ఆయన ఏ అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. సీనియర్ నాయకుడు యర్రగుడి చంద్రశేఖర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు తెలుగుయువత నాయకుడు తోపిరెడ్డి నవీణ్‌కుమార్‌రెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షుడు కోనసాని రాజారెడ్డి, మాజీ ఎంపిపి నాగులయ్య, మాజీ సర్పంచు సుబ్బయ్య పాల్గొన్నారు. మండలంలోని కస్తూరిరాజుగారిపల్లెకు చెందిన దేవరింటి వెంకటరమణ, వెంకటేసు, వెం కట రమణ, గంగయ్య, వెంకటేసు, గౌతమ్, నాగరాజు, విశ్వనాథ, యల్లయ్య, వెంకటేసు, వెంకటరమణ, రేషన్ నాగరాజు, తమ్మిశెట్టి సురేంద్ర, శ్రీనివాసులు, దేవరింటిశంకర్ తదితరులు బెంగుళూరుకు చెందిన టీ. మల్లేశ్వరరావు, జనార్దన్ రావు, రాఘవయ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, లక్ష్మీనారాయణ, రాజా, వెంకటేశ్వర్లు, దాము, వకస్తరాజు సమక్షంలో టీడీపీ సీనియర్ నేతలు పాపయ్య, సిద్దక వెంకటరామిరెడ్డి, దేవనాథరెడ్డి కండువాలు కప్పి వారిని టీడీపీలోకి ఆహ్వానించారు.

సంబేపల్లె: శెట్టిపల్లె, గాండ్లపల్లి, చిన్నజంగంపల్లి, బండకాడ హరిజనవాడ బిడికి గ్రామాల్లో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లు నరసారెడ్డి ఆయన సోదరుడు మల్లు విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి సోదరి శ్రీలత ప్రచారం నిర్వహించారు. నూరెకరాల రంగారెడ్డి, నాగార్జునరెడ్డి, బీసీ నాయకుడు కుంచపు రెడ్డెయ్య కొట్టే రామదాసు, రామచంద్రారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాపురం: మండలంలోని సుద్దమళ్ల పంచాయతీ దిగువ హరిజనవాడ, ఓబుల్‌రెడ్డిగారిపల్లె, దేవళంపల్లి, భయ్యారెడ్డిగారిపల్లె, మంగళపల్లి, మంగళ పల్లి హరిజన వాడ, తూపల్లి, దూదేకులపల్లెల్లో టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దూదేకులపల్లెలో 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మద్దిరేవుల రమేశ్‌రెడ్డి, చంద్రమౌళి, ఎంఎల్ వెంకట్రామిరెడ్డి, అంజనేయరెడ్డి, చెన్నారెడ్డి, అంజనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, నాగరాజు, నాగిరెడ్డి, మోహురి గోవిందరెడ్డి, చింతపిచ్చల రామకృష్ణ గౌడ్, దేవదర్శన్‌రెడ్డి, చిట్టి రెడ్డెయ్య పాల్గొన్నారు. ఏకిలపల్లె, పాలన్నగారి పల్లె, చిట్లూరు కస్బా, మాలపల్లి, హరిజనవాడ, రాఘ వరెడ్డిగారిపల్లె, నారాయణరెడ్డిగారిపల్లెల్లో ఈవీఎంలపై అవగాహన కల్పించారు.



ఇంటింటి ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి



సంబేపల్లెలో ప్రచారంచేస్తున్న మండిపల్లి సోదరి శ్రీలత, టీడీపీ నాయకులు



ఇంటింటి ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి

గాలివీడు: మండల కేంద్రంలో లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగల్లు ప్రాజెక్టు నుంచి అన్ని గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.. పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, ప్రభాకర్‌నాయుడు, మహమ్మద్‌రఫీ, భద్రప్పనాయుడు, మార్కెట్ క మిటీ మాజీ ఉపాధ్యక్షుడు కేడం లక్ష్మయ్య, టీడీపీ నాయకులు రాంమోహన్‌నాయుడు, శివప్పనాయుడు, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.;ఇలకుంట బోరెడ్డిరెడ్డిగరిపల్లెలో టీడీపీ నాయకులు ఈవీఎలలో ఓటింగ్ విధానంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మహమ్మద్‌రఫీ, రెడ్డిప్రసాద్‌రెడ్డి, టోపీవలిసాహెబ్, రామాంజులురెడ్డి, వెంకట్రామిరెడ్డి, నాగేశ్వరరావు, శివశంకర్, వీరాంజనేయులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

రైల్వేకోడూరు, మే 6: ఓటు హక్కు కల్గిన ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని రైల్వేకోడూరు ఎన్నికల అధికారిణి లీలారాణి తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటు హక్కు కల్గి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు జాబితాలో పేరు లేని వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీ ల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోడూరు నియోజకవర్గ ఎన్నికల కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అక్కడే ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

బీజేపీ పథకాలు ప్రజలకు వివరించండి

చిట్వేలి, మే 6 : అభివృద్ధి విషయంలో బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చిట్వేలిలో బూత్ కమిటీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ హయాంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. కూటమి అభ్యర్థులకు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్ర నాయకులు తొంబరపు సుబ్బరాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి, కోడూరు కన్వీనర్ పోతుగుంట రమేష్‌నాయుడు, మండల అధ్యక్షుడు బాపూజీ, నాగేశ్వరరాజు, మహిళా నేత ఆదిలక్షుమ్మ, లక్ష్మీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీసీసీ మైనార్టీ చైర్మన్‌గా నయాబ్ సయ్యద్ అలీ

రాయచోటిటౌన్, మే6: అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్‌గా రాయచోటి పట్టణానికి చెందిన నయాబ్ సయ్యద్‌అలీని నియమిస్తూ సోమవారం రాయచోటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు షేక్. అల్లాబకష్ నియామక పత్రాలను అందజేశారు. గతంలో ఉన్న డీసీసీ మైనార్టీ చైర్మన్ మన్సూర్ అలీఖాన్ పార్టీ నుండి బయటకు వెళ్లిపోవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ మహమ్మద్‌రఫీ, సేవాదళ్ చైర్మన్ అమీర్‌బాషా, డీసీసీ జనరల్ సెక్రటరీ మహమ్మద్‌అలీఖాన్, జిల్లా కార్యదర్శి బషీర్‌బేగ్, డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా, దనపల్లె టౌన్ ప్రెసిడెంట్ సాహెబ్ తదితర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆది భైరవస్వామికి మండల పూజ

గాలివీడు, మే6: మండలంలోని పందికుంట పంచాయతీ దేవరపల్లిలో ఉన్న ఆదిభైరవస్వామికి సోమవారం మండల పూజ ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు కానాల బయ్యారెడ్డి, శివారెడ్డితెలిపారు. మార్చి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆదిభైరవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 40 రోజుల పాటు పూజలు చేశారు. 41వ రోజు మండల పూజ, అభిషేకాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాల పంపిణీ , అనంతరం అన్నదానంచేశారు.



చంటిబిడ్డ తల్లులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి పిల్లలను హత్తుకొని చేరదీస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు







రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యంకు భారీ గజమాలలు వేసి పూలవర్షం కురిపిస్తూ స్వాగతిస్తున్న ప్రజలు, నందలూరు మండలం యల్లమరాజుపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం, మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జనసేన నేత శ్రీనివాసరాజు తదితరులు, సుండుపల్లె మండలం బెస్తపల్లిలో టీడీపీ నాయకులకు ఘనస్వాగతం పలుకుతున్న మైనార్టీ నాయకులు

టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం
- ప్రచారానికి స్వచ్ఛందంగా తరలివస్తున్న జనం
- భారీ ఎత్తున స్వాగతిస్తూ సుగవాసిని ఆదరిస్తున్న ప్రజాగణం
- నియోజకవర్గంలో కూటమి నేతల ముమ్మరప్రచారం

రాజంపేట, మే 6: టీడీపీతోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. ఆయన సోమవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా రాజంపేట, సుండుపల్లి, వీరబల్లి, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించారు. ఆయన రాకకోసం పల్లెల్లో ప్రజలు గంటల తరబడి ఎదురు చూస్తుండగా, ప్రతి గ్రామంలోనూ ప్రజలు తెలుగుదేశం పార్టీకి జేజేలు పలుకుతున్నారు. బాణసంచా, డప్పులు, మంగళహారతులు, గజమాలలు కోలాహలం మధ్య స్వాగతం పలుకుతున్నారు. నియోజకవర్గ నేతలు పోలి సుబ్బారెడ్డి, మేడా విజయశేఖర్‌రెడ్డి (బాబు), జనసేన పార్టీ పార్లమెంటరీ నేతల శ్రీనివాసరాజు, జనసేన పార్టీ పరిశీలకుడు అతికారి కృష్ణ, బీజేపీ నేతలుసాయిలోకేష్, నాగోతు రమేష్‌నాయుడు, పోతుగుంట రమేష్‌నాయుడు, ఆర్టీసీ రీజియన్ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయసాగర్, ఒంటిమిట్ట సీనియర్ బీసీ నేత, కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, బీసీ నాయకులు, ఎలక్ట్రికల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ రమణ, రాజంపేటకు చెందిన మైనారిటీ నాయకులు గుల్జార్‌బాషా, అబూబకర్, క్షత్రియ సంఘ నాయకులు, న్యాయవాది శరత్‌కుమార్‌రాజు, టీడీపీ అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు, జిల్లా మహిళాధ్యక్షురాలు అనసూయమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు టి.లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, టీడీపీ సీనియర్ నాయకులు మాలేపాటి రామకృష్ణంనాయడు, మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, పట్టణ అధ్యక్షులు డీఆర్‌ఎల్ మణి, సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొందూరు కొండయ్యనాయుడు, బాపనయ్యనాయుడు, వెంకటేశ్వర్లనాయుడు, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నవీన్, రాజంపేట మండల మాజీ ఉపాధ్యక్షుడు నాగ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నూరు సుధాకర్, బీసీ నాయకులు ఇడిమడకల కుమార్, మహిళానేత మిరియాల జ్యోతి, రాష్ట్ర టీడీపీ మహిళా ఉపాధ్యక్షు రాలు మల్లెల శ్రీవాణి, బీసీ నాయకులు మల్లెల సుబ్బరాయుడు తదితరులు ఈ ప్రచారాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.



నందలూరు నల్లతిమ్మాయపల్లెలో ప్రచార రథంపై సుగవాసి బాలసుబ్రమణ్యం, నియోజకవర్గ నేతలు పోలి సుబ్బారెడ్డి, మేడా విజయశేఖర్‌రెడ్డి, బీజేపీ నేత నాగోతు రమేష్‌నాయుడు, జనసేన నేత శ్రీనివాసరాజు

అబద్ధాలు చెప్పం.. ఆడిన మాట తప్పం

సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు ప్రచారం అందరినీ ఆకట్టుకుంటోంది. అబద్ధాలు చెప్పం.. ఆడిన మాట తప్పం.. ఇది సుగవాసి కుటుంబీకులకు ఉన్న మంచిపేరు... రాజంపేట ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తు.చ తప్పకుండా నిలబెట్టుకుంటామని ఆయన చెబుతున్నారు. తమ తండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు 40 ఏళ్ల రాజకీయాలు చేస్తున్నారని, మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలుపొందాడని తెలిపారు. ఇప్పటికీ, అప్పటికీ, ఎప్పటికీ సుగవాసి పాలకొండ్రాయుడు పేరు రాజంపేట పార్లమెంటు, రాయచోటి నియోజకవర్గంపై నిలుస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు తమ ఆత్మీయ బంధువులన్నారు. తమ సామాజిక వర్గం రాయచోటిలో తక్కువ ఉన్నప్పటికే బీసీలే తమను ఆదరిస్తుంటారన్నారు. నెల రోజుల క్రితనం తన అన్నకు టికెట్టు ఇస్తే, ఈ నెల రోజుల్లోపలే ఆరు మండలాల్లో ప్రచారం చేశామన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు, మహిళలు, యువకులు అన్ని వర్గాల ప్రజలు, ఎస్టీ,ఎస్సీ, బీసీ,మైనారిటీ ఉన్నత వర్గాల వారందరూ ఆప్యాయంగా తమను స్వాగతిస్తున్నారన్నారు. ప్రచారాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా రావడం చూస్తే విజయం ఖాయమైందన్నారు. తమ అన్న సుగవాసి బాలసుబ్రమణ్యం ఎంతో నీతి, నిజాయితీ కలిగిన వ్యక్తి అని, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసే నైజం కలిగిన నాయకుడన్నారు. ఆయన జడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఆయన భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని, రాజంపేటను జిల్లా చేయడం తథ్యమన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మించడం, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం తమ అన్న ముందున్న లక్ష్యమన్నారు.

సిద్దవటం: తెలుగుదేశం పార్టీకి ఓటేద్దాం.. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం అంటూ రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకుడు అతికారి కృష్ణ, టీడీపీ నాయకుడు కుప్పాల వెంకటసుబ్బయ్య, సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీలో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకే ఓటు వేసి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట యువ నాయకుడు రాజా నాయుడు, హరిప్రసాద్, రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, టీడీపీ నాయకుడు జింక శివ తదితరులు పాల్గొన్నారు.

నందలూరు: గతంలో లోకో షెడ్డు, ఆల్విన్ ఫ్యాక్టరీ ఉద్యోగులతో కళకళలాడిన నందలూరులో ఆ రెండు పరిశ్రమలు మూతపడటం బాధాకరమని, ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తేవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం హామీ ఇచ్చారు. సోమవారం నందలూరు మండలంలోని నల్లతిమ్మాయపల్లెలో ఆయన ప్రసంగించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజంపేటను జిల్లా కేంద్రం చేసేందుకు చర్యలు ప్రారంభిస్తానన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఇతర అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత మేడా విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ అరాచక పాలనను ప్రతి ఒక్కరూ ఓటుతో అంతం చేయాలన్నారు. ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ సుగవాసి బాలసుబ్రమణ్యంను భారీ మెజారిటీతో గెలిపిస్తే రాజంపేటతో పాటు నందలూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన వారం రోజుల్లో ముగియనుందన్నారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయసాగర్, సమ్మెట శివప్రసాద్, మల్లికార్జున రెడ్డి, బీజేపీ నాయకులు నాగోతుల రమేష్‌నాయుడు, షబ్బీర్ అహమ్మద్, వినోద్‌వర్మ, డాక్టర్ అరిగె రాంప్రసాద్, జనసేన పార్టీ నాయకులు ఆకుల చలపతి, కోలాటం హరికృష్ణ, భారతాల ప్రశాంత్, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: రాజంపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సుబ్రమణ్యం, ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని టీడీపీ మండల ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్త మాధవరం, కొండమాచుపల్లి, మృకుండాశ్రమం గ్రామాల్లో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నామాల వెంకటయ్య, ఆంజనేయరెడ్డి, మావిళ్ల శ్రీహరి, సాదు శ్రీనివాసులు, బి.వి.రమణ, గజ్జల నరసింహారెడ్డి, కొమరా వెంకటనరసయ్య, కరెంటు రమణ, అడ్వకేటు రాందాసు, బొబ్బిలి రాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సుండుపల్లె: మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దినేనికాల్వ గ్రామ పంచాయతీ బెస్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్ నాయుడు, చప్పిడి రమేశ్‌నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు శివారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, చంద్రశేఖర్‌రాజు, దామోదర్ నాయుడు, మంగిరి రమణ, చాన్‌బాషా, జనసేన మహిళా నాయకురాలు రెడ్డిరాణి, రామాశ్రీనివాస్, ఓబులేసు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలి

వైసీపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ నియోకజకవర్గ కన్వీనర్ రామజగదీశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా ప్రచారం చేసుకుని ఐదేళ్ల ప్రజలను మోసం చేసిన జగన్‌ని గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్ల వెనుకబడిందని, మళ్లీ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు.

కూటమి గెలిస్తే రూ.4 వేలు పెన్షన్

ఏపీలో కూటమి గెలిస్తే రూ.4 వేలు పెన్షన్ అందజేస్తామని మాజీ మండల అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. సోమవారం మడితాడు గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యంలను గెలిపించాలని ఓటర్లను కోరారు.



నందలూరు ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



సిద్దవటంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న జనసేన నేత అతికారి కృష్ణ



సుగవాసి ప్రసాద్‌బాబుకు అడుగడుగునా గజమాలలతో స్వాగతిస్తున్న అభిమానులు



రాజంపేటలో ఓ పెద్దాయనకు హృదయ పూర్వకంగా నమస్కరిస్తున్న బాల సుబ్రమణ్యం

భూమి విషయంలో ఘర్షణ

- ఏడుగురికి గాయాలు

ఓబులవారిపల్లె, మే 6: భూమి తగాదా కారణంగా రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో ఏడుగురు గాయ పడ్డారు. స్థానికుల కథనం మేరకు మండలంలోని బాలిరెడ్డిపల్లె ఇంద్రనగర్ హరిజనవాడకు చెందిన డేగల నరసింహులు, దుర్గమ్మ, నాగార్జున, చక్రి పెంచలయ్యకు చెందిన పొలాలను అదే గ్రామానికి చెందిన కటారు నరసింహుడు, గుర్రం రెడ్డెయ్య, లక్ష్మీదేవి కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్నారు. ఈ భూమి విషయంలో యజమానులకు, కౌలుదారులకు కొంత కాలంగా వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సోమవారం రెండు వర్గాలు ఘర్షణ పడ్డాయి. దీంతో గాయపడిన ఏడుగురి రైల్వే కోడూరు ఆస్పత్రికి తరలించారు. కటారు నరసింహుడు, రెడ్డెయ్య, లక్ష్మీదేవికి తీవ్ర గాయాలు కావడంతో తిరుపతికి తరలించారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న పంతగాని

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాయచోటిటౌన్, మే 6: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహాన్ని సోమవారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో గుర్తించినట్లు అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అతను మృతి చెంది మూడు రోజులై ఉంటుందని, నెరిసిన గడ్డం, తెలుపురంగు ప్యాంటు, లైట్ గ్రీన్ రంగు కలిసిన ఫుల్ హ్యాండ్ గళ్లచొక్కా ధరించి ఉన్నాడని, మృతదేహం పక్కన తెల్లని చెప్పులు కూడా ఉన్నాయన్నారు. మృతుడికి 50 నుంచి 55 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే రాయచోటి సీఐ 9121100559, ఎస్ఐలు సెల్ 9121100560, 9121100561 చేసి సమాచారం అందించాలన్నారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

డివైడరు ఢీకొని కానిస్టేబుల్‌కు గాయాలు

చెన్నూరు, మే 6: మండలంలోని కమలాపురం రోడ్డు రుద్రభారతిపేట ఎదురుగా డివైడర్‌ను ఢీకొని క్రిష్ణనాయక్ అనే కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కమలాపురం పోలీసుస్టేషన్ లో విధులు నిర్వహించే ఈయన విధుల అనంతరం ఇంటికి వెళుతుండగా రుద్రభారతిపేట వద్ద రహదారిపై ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో గాయపడ్డ ఆ కానిస్టేబుల్‌ను స్థానికులు 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ క్రిష్ణనాయక్



బద్వేలు నియోజకవర్గంలో ఫ్యానుకు ఎదురీతే...

- భూదందాలు, భూకబ్జాలతో వైసీపీకి మైనస్
- బద్వేలులో కూటమి వర్సెస్ వైసీపీ బిగ్ ఫైట్
- సూపర్‌సిక్స్, చేరికలతో దూసుకుపోతున్న కూటమి అభ్యర్థి
- ఓటరులో కనిపిస్తున్న మార్పు

(కడప - ఆంధ్రజ్యోతి): బద్వేలు.. ఈ పేరు వింటే కాలజ్ఞాన కర్త మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వాములు, పొలిటికల్‌గా రాజకీయ కురువృద్ధులు బిజివేముల వీరారెడ్డి, శివరామక్రిష్ణరావు గుర్తుకు వస్తారు. అలాంటి ఆ నియోజకవర్గం అంటేనే ఇప్పుడు భూకబ్జాలకు నిలయంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ నేతలు భూకాలకేయులుగా మారి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు, ప్రైవేటు ఆస్తులను కొల్లగొట్టేశారు. దాదాపు 2వేల ఎకరాలు భూములు అన్యాక్రాంతమయ్యాయని చెబుతారు. అటు కలసపాడు నుంచి ఇటు అట్లూరు వరకు కాశినాయన, పోరుమామిళ్ల, బికోడూరు, బద్వేలు, గోపవరం ఇలా అన్ని మండలాల్లో వైసీపీ నేతలు భూములు ఆక్రమించేశారు. ఇక బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ల మండలాల్లో అయితే ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలు కూడా వైసీపీ అండ్ కో లాగేసుకుంది.

జనంలో భయం

బద్వేలు వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధనే మళ్లీ పోటీ చేస్తున్నారు. 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈమె గెలుపొందారు. పేరుకే ఎమ్మెల్యే అయినా పెత్తనమంతా ఎమ్మెల్సీ గోవింద రెడ్డిదే. బద్వేలు, గోపవరం మండలాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ గత ప్రభుత్వాలు పేదలు, ప్రభుత్వ ఉద్యోగులకు దశాబ్దాల కిందట ఇంటి పట్టాలు ఇచ్చారు. ఆర్థిక పరిస్థితి కారణంగా కొందరు ఇక్కడ ఇళ్లు కట్టుకోలేదు. అయితే ఆ స్థలాలపై కన్నేసిన ముఖ్యనేతల అనుచరులు వారంతా నకిలీ పట్టాలు సృష్టించి ఆక్రమించేశారు. ఎదురు తిరిగితే దాడులు, కేసులు పెట్టి లాగేసుకుంటున్నారు. వైసీపీ అండలేని జనం చిగురుటాకుల్లా వణికిపోయారు. ఓ చైర్మన్ అనుచరుడు మరో నేత ముగ్గురూ కలిసి పట్టణంలో స్థలాలు కొట్టేశారని చెబుతారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, గోపవరం మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు స్థలాలను కబ్జా చేశారు.

నియోజకవర్గంలోని మండలాలు
కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల, బికోడూరు, బద్వేలు, గోపవరం, అట్లూరు

మొత్తం ఓట్లు : 2,19,290
పురుషులు : 1,09,163
మహిళలు : 1,10,122
ఇతరులు : 5

ప్రధాన సామాజిక వర్గాల ఓట్లు సుమారు
రెడ్లు : 55000
మాదిగ : 30000
మాల : 25000
యాదవ : 23000
బలిజ : 25000
వైశ్య : 16000
ముస్లిం : 11000
వడ్డెర : 5000
ముదిరాజ్ : 5000

దూసుకుపోతున్న ఉమ్మడి అభ్యర్థి

పొత్తులో భాగంగా బద్వేలు నుంచి కూటమి అభ్యర్థిగా బొజ్జా రోశన్న బరిలో ఉన్నారు. పేరుకే బీజేపీ అయినప్పటికీ కూటమి బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ కుమార్ రెడ్డి భుజస్కంధాలపై నడిపిస్తున్నారు. బాబు భవిష్యత్తు గ్యారంటీ పేరుతో తొలుత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితీష్ బొజ్జన్న నియోజకవర్గమంతా చుట్టారు. ఇక రితీష్‌కుమార్ రెడ్డి నియోజకవర్గంలో పాదయాత్ర చేశారు. సూపర్ సిక్స్ పథకాలను జనంలోకి బాగా తీసుకెళ్లారు. గతంలో ఎన్నడూలేని విధంగా వైసీపీ నుంచి పెద్ద ఎత్తున టీడీపీలోకి చేర్చుకున్నారు. బద్వేలులో అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ సోదరులు సహా పలువురిని టీడీపీలో చేర్చుకున్నారు. గోపవరం, అట్లూరు, బి.కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన నుంచి పెద్ద ఎత్తున వైసీపీ నేతలను సైకిలు గూటికి చేర్చారు. ఇక వైసీపీ చేసిన భూదందాలు, దౌర్జన్యాలు కూటమి అభ్యర్థికి బాగా కలిసి వస్తున్నాయి. మళ్లీ వైసీపీ గెలిస్తే భూములు ఉండవు, స్థలాలు ఉండవనే భయం కలిసి వస్తోంది. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు జనాలకు బాగా కనెక్ట్ అయ్యాయి. టీడీపీ పాలనతో, వైసీపీ పాలనను జనం పోల్చుకుని ఈ అరాచకాలు భరించలేమంటూ కూటమి వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. రితీష్ పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తారో ఒక డైరీలో రాసుకుని హామీ ఇస్తూ వచ్చారు.



బొజ్జా రోశన్న (బీజేపీ)

బలహీనతలు

బద్వేలులో వీరారెడ్డి బతికున్నంత కాలం టీడీపీకి కంచుకోట. అలాంటిది తరువాత కాంగ్రెస్, వైసీపీ లకు కోటగా మారింది. 2001 లో జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గెలుపొందారు. 2004 నుంచి ఇంత వరకు ఒక్కసారి టీడీపీ గెలవలేదు. అయితే ఇప్పుడు కూటమి తరపున బీజేపీ అభ్యర్థిగా బొజ్జా రోశన్న పోటీ చేస్తు న్నారు. అయితే ఇప్పుడు సైకిలు లేదుకాబట్టి ఆ ఓట్లన్నీ కమలం గుర్తుకు పడాలి. ఎంత మేర ఆ ఓట్లు డైవర్ట్ చేస్తారనేది ప్రధానంశం. కొన్ని మండలాల్లో టీడీపీ మండల కమిటీలు బలహీనంగా ఉన్నాయి. ఆది నుంచి టీడీపీలో ఉన్న వారిని కలుపుకోకపోవడం. ఎన్నికలు అయితే విజయమ్మ, రితీష్ అందుబాటులో ఉండరనే అపవాదు ప్రజల్లో నెలకొంది.

వైసీపీకి బలం

ఎమ్మెల్యేగా తిరిగి డాక్టర్ సుధ పోటీ చేసినా మొత్తం అంతా నడిపించేది ఎమ్మెల్సీ గోవిందరెడ్డి. ఆయన రాజకీయాల్లో అడుగు పెట్టినప్పటి నుంచీ పోల్‌మేనేజ్‌మెంటు చేయడంలో సిద్ధహస్తుడు. అధికారంలో ఉండడం ఎంతైనా ఖర్చు చేయడం కలిసి వస్తుంది.

బలహీనతలు

పేరుకే ఎమ్మెల్యే. ఈ ఐదేళ్లలో వైసీపీ నేతలు నియోజక వర్గాన్ని పెద్దఎత్తున ప్రభుత్వ భూములను ఆక్రమించేశారు. ఖాళీ స్థలం ఉన్నవారు భూములు సాగు చేయనివారు భయంగా బతకాల్సి వచ్చింది. దీంతో జనమంతా వ్యతిరేకతతో ఉన్నారు. మళ్లీ వైసీపీ వస్తే ఉన్న ఇళ్లు, ఆస్తులు లాక్కుంటారనే భయం వారిలో ఉంది. ఇక పార్టీలో పెత్తనం కానీ, పదవులు కానీ ప్రధాన పార్టీలోని ఒక సామాజిక వర్గానికే ప్రాధాన్యమిస్తున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మళ్లీ వస్తే భూములు, ఇళ్లు లాక్కుంటారనే భయం జనాల్లో ఉంది. ఇక ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఆయన బావమర్ది కాశినాయన మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాధరెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. రెండు వర్గాలుగా విడిపోయాయి. భూకబ్జాలు ఒక చోటకే పరిమితం కాలేదు. నియోజకవర్గంలో అన్ని చోట్ల భూకబ్జాలు జరగడం, సామాన్య జనాల్లో భయం నెలకొంది. రూ.130 కోట్లతో బద్వేలు పట్టణంలో అభివృద్ధి పనులకు సీఎం శంకు స్థాపన చేసినా నిధుల లేమి కారణంగా పను లు మధ్యలోనే ఆగిపోవడం, ఇచ్చిన హామీలు నెరవేరక పోవడం, సోమశిల నుంచి నీరు ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేరకపోవడం.



డాక్టర్ సుధ (వైసీపీ)

తంబళ్లపల్లె నియోజకవర్గంలో మూడు సార్లు
ఎన్టీఆర్ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారానికి తంబళ్ళపల్లె నియోజకవర్గానికి వచ్చిన ఎన్టీఆర్(ఫైల్)

ములకలచెరువు, మే 6: టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) మూడు సార్లు ఎన్నికల ప్రచారం కోసం తంబళ్లపల్లె నియోజకవర్గానికి వచ్చారు. 1983లో పార్టీ స్థాపించిన తరువాత జరిగిన ఎన్నికల్లో భాగంగా ప్రచారం కోసం మొదటి సారి తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువుకు వచ్చారు. అప్పటి టీడీపీ అభ్యర్థి, ఉమ్మడి చిత్తూరు జిల్లా తొలి పార్టీ అధ్యక్షుడు ఏవీ ఉమాశంకర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ములకలచెరువు బస్టాండు సర్కిల్‌లో ప్రచారథం నుంచి ప్రసంగించారు. 1984లో టీడీపీ తరపున పోటీ చేసిన ఏవీ లక్ష్మీదేవమ్మకు మద్దతుగా ప్రచారం చేసేందుకు తంబళ్లపల్లెకు వచ్చారు. 1994లో ములకలచెరువుకు వచ్చారు. అప్పట్లో హెలీకాప్టర్‌లో వచ్చి స్థానిక జడ్పీ హైస్కూల్‌లో దిగారు. ఏవీ లక్ష్మీదేవమ్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ములకలచెరువులోని కదిరి రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అప్పట్లో ఎన్టీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

ఓటరు స్లిప్పు అందలేదా ?



కడప (ఎర్రముక్కపల్లె), మే 6: లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ ఎన్నికల్లో భాగంగా 13న పోలింగ్ జరగనుంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతుండడంతో ఓటర్లకు స్లిప్పుల పంపిణీ ముమ్మరంగా జరుగుతుంది. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు స్లిప్పులు అందించడానికి బూత్‌లెవల్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించారు. కానీ చాలా మందికి ఓటరు స్లిప్పులు అందలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సంబంధిత బీఎల్‌ఓ ద్వారా పొందే అవకాశం ఉంది.

ఏం చేయాలంటే...
ఓటరు స్లిప్పులు ఎన్నికల సిబ్బంది నుంచి అందకుంటే ఆన్‌లైన్, మొబైల్‌యాప్, హెల్ప్‌లైన్ నంబరు, మొబైల్ ఎస్ఎంఎస్‌ద్వారా పొందడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఒకవేళ ఫిజికల్ లేదా డిజిటల్ ఓటరు స్లిప్పు లేకపోయినా నేరుగా పోలింగ్ బూత్‌కు వెళ్లి చెక్ చేసుకోవచ్చు. అదే పోలింగ్ కేంద్రంలో పేరు ఉంటే గుర్తింపు కార్డు చూపి ఓటు వేయవచ్చు.

ఒక్క మెసేజ్‌తో...
ఓటరు గుర్తింపు కార్డు నెంబరును టైప్ చేసి 19501950 లేదా 92117 28082 నెంబరుకు ఎస్ఎంఎస్ పంపితే వివరాలు వస్తా.యి. ఎటువంటి రుసుం లేకుండానే ఈ నెంబరుకు పంపిన వివరాలను సరిపోల్చుకుని ఎన్నికల సంఘం తగిన సమాచారం పంపుతుంది.

ఆన్‌లైన్‌లో అయితే...
సీఈఓ.ఏపీఎన్ఐసీ.ఇన్ వెబ్‌సైట్‌లో సెర్చ్‌యువర్‌నేమ్, అసెంబ్లీ, ఓటరు సర్వీసు పోర్టల్ మెనూ ద్వారా ఓటరు గుర్తింపు కార్డు లేదా మొబైల్ నెంబరులేదా పేర్లు ఇవ్వడం ద్వారా ఏ నెంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చో తెలుసుకోవడంతో పాటు డిజిటల్ స్లిప్పులుడౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఎలక్టోరల్ సెర్చ్ ఈసీఐ గవర్నమెంటు.ఇన్ ద్వారా వివరాలు పొందుపనిరిచి ఓటరు డిజిటల్ స్లిప్పు పొందవచ్చు.

టోల్‌ఫ్రీ నంబరు ద్వారా...
కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 24గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ (టోల్‌ఫ్రీ)నెంబరు 1950కి ఫోను చేసి ఓటర్ల వివరాలను లేదా ఓటరుకార్డు గుర్తింపు నెంబరు తెలియజేయడం ద్వారా కూడా పోలింగ్ కేంద్రం, బూత్‌నెంబరు తదితర వివరాలు పొందవచ్చు.

మెయిల్ నుంచి
ఎన్నికల సంఘానికి మెయిల్ కంప్లయింట్ రేట్ ఆఫ్ సీసీఐ గవర్నమెంటు ఇన్ ద్వారా కూడా మనగ్రీవెన్స్ ఇచ్చి పోలింగ్ బూత్ వివరాలను తిరిగి మెయిల్ ద్వారా పొందవచ్చు.

మొబైల్ యాప్‌తో...
ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోరు నుంచి ఐఓఎస్‌వినియోగదారులు యాప్ స్టోరు నుంచి ఓటరు హెల్ప్‌లైన్ యాప్ అన్న అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు ఇవ్వాలి. దీని ద్వారా ఏ నెంబరు పోలింగ్‌బూత్‌లో ఓటు వేయవచ్చో తెలుసుకోవచ్చు.

ఇలా కూడా పొందవచ్చు
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఓటర్స్.ఈసీఐ గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌లో సెర్చ్‌ఇన్ ఎలక్టోరల్ ఆప్షన్ సెలక్ట్ చేసి వ్యక్తుల వివరాలను పొందుపరచడం ద్వారా కూడా ఎతలుసుకోవచ్చు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఈఓ.ఏపీ.ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఆఫీసర్ డిటైయిల్, బూత్‌లెవల్ ఆఫీసర్ డిటైయిల్ అన్న ఆప్షన్ ద్వారా జిల్లా నియోజకవర్గం అక్కడ పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌ఓల ఫోను నెంబర్లను తెలుసుకుని వారికి ఫోను చేసి బూత్ నెంబరు వివరాలను పొందవచ్చు.



ముప్పేట 'రక్షణ'లో ప్రధాని సభా స్థలం

కలికిరి, మే 6: కలికిరి సమీప నగరిపల్లె దగ్గర బుధవారం జరుగన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన మూడు రక్షణ సంస్థలు వలయంగా ఏర్పడ్డాయి. సభా ప్రాంగణం ఎదురుగా సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ఉగ్రవాద నిరోధక తీవ్రవాద వ్యతిరేక శిక్షణా సంస్థ (సీఐఏటీ-3) వుంది. దాని పక్కనే సరిహద్దు భద్రతా దళాల (బీఎస్ఎఫ్) 65వ బెటాలియన్ ఏర్పాటైంది. దానికి ఆనుకునే ఇండో టిబెట్ సరిహద్దు భద్రతా పోలీసు 53వ బెటాలియన్ వుంది. ఇక సభా స్థలికి వెనుకవైపు సైనిక్ స్కూల్ వుంది. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ భద్రతా దళాల ప్రాంగణాలన్నీ సభ ఎదురుగానే వుండడంతో ప్రధాని, ఇతర నేతలు కూడా వేదిక మీది నుంచి వీటిని స్పష్టంగా చూసే వీలుంది.

మహల్ కట్టలేదు.. షాదీ జరపలేదు!

- పీలేరు నియోజకవర్గంలో దుస్థితిలో షాదీ మహళ్లు
- పీలేరు పట్టణంలో ప్రారంభం కాని పనులు
- వెక్కిరిస్తున్న శిలాఫలకం..
- హామీలతో ప్రజలను మోసగించిన వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు

పీలేరు/కలకడ/గుర్రంకొండ/వాల్మీకిపురం/కలికిరి, మే 6: 'పీలేరు నియోజకవర్గంలోని మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగా పీలేరు నియోజకవర్గంలోని షాదీ మహళ్లను ఆధునికీకరిస్తాం. తొలుతగా పీలేరు పట్టణ ముస్లిలం కోసం రెండు ఎకరాల విశాల ప్రాంగణంలో రెండు ఫ్లోర్లు, అత్యాధునిక వసతులతో కూడిన షాదీమహల్‌ను నిర్మిస్తాం. ఆ తరువాత నియోజకవర్గంలోని మిగిలిన ప్రాంతాల్లోని షాదీ మహళ్లను అభివృద్ధి చేస్తాం" అంటూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి 2022లో పవిత్ర రంజాన్ మాసం సామూహిక నమాజు సందర్భంగా ప్రకటించారు. దీంతో వారిద్దరూ మాట ఇచ్చినట్లు కొత్త షాదీ మహల్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, పేద, మధ్యతరగతి కుటుంబాల వారు అతి తక్కువ ఖర్చుతో వివాహాలు జరిపించుకోవచ్చునని సంబరపడ్డారు. అలా ప్రకటించిన ఏడాది తరువాత మళ్లీ రంజాన్ మాసంలోనే 2023, ఏప్రిల్ 17వ తేదీ వారిద్దరూ ఎంతో ఆర్భాటంగా పీలేరు-తిరుపతి మార్గంలో కొత్త షాదీ మహల్ నిర్మాణానికి శిలాఫలకం కూడా వేశారు. కొత్త షాదీ మహల్ నిర్మాణానికి తన ఎంపీ ల్యాడ్స్‌లో నుంచి నిధులు కేటాయిస్తానని, పనుల పర్యవేక్షణ బాధ్యత ఏపీఈడబ్ల్యూఐడీసీ (ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ)కి అప్పగించామని, రూ.2 కోట్ల అంచనాలతో నూతన భవనం నిర్మిస్తామని శిలాఫలకం ఆవిష్కరణ సభలో వారిద్దరూ ప్రకటించారు. ఆ శిలాఫలకం వేసి ఏడాది దాటింది. ఇంతవరకు అక్కడ ఒక్క ఇటుక కూడా పడలేదు. స్థానిక మదనపల్లె మార్గంలోని ఈద్గా పక్కన ఉన్న పాత షాదీ మహల్‌ను అనాలోచితంగా కూల్చి వేశారని, కూల్చివేత కారణంగా స్థానికుల్లో వ్యతిరేకత రాకూడదన్న తలంపుతో హడావిడిగా కొత్త షాదీ మహల్ ప్రకటన చేశారని, షాదీ మహల్ నిర్మాణానికి వైసీపీ నాయకుల్లో చిత్తశుద్ధి లేదనే ఆరోపణలు పీలేరులో సర్వత్రా వినిపిస్తున్నాయి. కేవలం పీలేరులోనే కాకుండా నియోజకవర్గంలోని కలికిరి, వాల్మీకిపురం, కలకడ పట్టణాల్లోనూ షాదీ మహళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, గుర్రంకొండలో సైతం కొత్త షాదీ మహల్ నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీ కేవలం నీటి మూటగానే మిగిలిపోయిందని, ముస్లింలు అధికంగా ఉండే పీలేరు నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన చోట్ల పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చుననే విమర్శలు వినవస్తున్నాయి.

హడావిడిగా పాత షాదీ మహల్ కూల్చివేత

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తొలినాళ్లలో పీలేరు పట్టణ షాదీ మహల్‌ను స్థానిక మదనపల్లె మార్గంలోని ఈద్గా మైదానం పక్కన నిర్మించారు. కేవలం రూ.వేయి నామ మాత్రపు రుసుంతో మండలంలోని ముస్లింలు అందులో వివాహాలు జరుపుకునేవారు. పెరిగిన అవసరాలకు అనుగుణంగా దానిని పెద్దది చేయాలన్న తలంపుతో నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాని అభివృద్ధి కోసం రూ.కోటి నిధులు మంజూరు చేసి 2013 మే 27న శిలాఫలకం వేశారు. ఆ తరువాత ఆయన ముఖ్యమంత్రిగా దిగిపోవడం, ఆ తరువాత వచ్చిన ప్రజాప్రతినిధులు ఆ నిధుల గురించి పట్టించుకోకపోవడంతో అవి వెనక్కు వెళ్లిపోయాయి. ఈలోపు పీలేరు పట్టణంలో జనాభా పెరిగిపోవడంతో ఈద్గా మైదానం సరిపోవడం లేదని, షాదీ మహల్ శిథిలావస్థకు చేరుకుందని, దానిని కూల్చివేసి మరోచోట నిర్మిస్తామని, కూల్చివేతతో ఏర్పడే ఖాళీ స్థలాన్ని ఈద్గాలో కలుపుకోవచ్చునని స్థానిక వైసీపీ నాయకులు 2022లో దానిని కూల్చి వేశారు. ఆ తర్వాత రంజాన్ మాసం సామూహిక నమాజు కోసం పీలేరుకు వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యేలు కొత్త షాదీ మహల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. హడావిడిగా షాదీ మహల్ కూల్చివేసిన వైసీపీ నాయకులకు కొత్త షాదీమహల్ నిర్మాణానికి స్థలం కరువైంది. దీంతో పీలేరు-తిరుపతి మార్గంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలంలో షాదీ మహల్ నిర్మిద్దామని నిర్ణయించారు. అలా 2023, ఏప్రిల్ 17న ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ స్థలంలో షాదీ మహల్ నిర్మాణానికి శిలాఫలకం వేశారు.




శిథిలావస్థలో వాల్మీకిపురం షాదీ మహల్

ప్రారంభం కాని పనులు

కొత్త షాదీ మహల్ నిర్మాణానికి రూ.2 కోట్లు వెచ్చిస్తామని గొప్పగా ప్రకటించిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ తరువాత వాటి మంజూరు కోసం కృషి చేసిన దాఖలాలు లేవు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎంపీ ల్యాడ్స్ ద్వారా తొలి విడతగా రూ.50 లక్షలు మంజూరైతే వాటికి మ్యాచింగ్‌గా పీలేరు గ్రామ పంచాయతీ నుంచి రూ.50 లక్షలు విడుదల చేసేలా ప్రణాళిక రూపొందించారని, అసలే ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న పీలేరు గ్రామ పంచాయతీ నుంచి ఒక్కసారిగా అంత పెద్ద మొత్తం మంజూరు చేయడం సాధ్యం కాని పని అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎంపీ ల్యాడ్స్ నుంచైనా నిధులు మంజూరై ఉంటే అంతో ఇంతో పనులు మొదలయ్యేవని, అవి కూడా రాకపోవడంతో అటువైపు తొంగి చూసేవారు కరువయ్యారు. షాదీ మహల్ కోసం కేటాయించిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి స్థానిక నేతలు చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం అక్కడ కేవలం శిలాఫలకం మాత్రం ఉత్సవ విగ్రహంలా నిల్చుని ఉంది.

కలకడలో పేరుకే షాదీ మహల్

కలకడలో ఉన్న షాదీ మహల్ కేవలం పేరుకు మాత్రమే ఉంది. 2002లో కలకడకు చెందిన దాత కేసర్ల వెంకటరత్నం షాదీ మహల్ కోసం 30 సెంట్ల స్థలం వితరణగా ఇవ్వడంతో అందులో షాదీ మహల్ నిర్మించారు. అయితే అందులో పెళ్లిళ్లు జరుపుకోవడానికి వసతులు అనువుగా లేవని గ్రామస్తులు వాపోతున్నారు. హాలు చిన్నదిగా ఉండడంతో కార్యాలు జరపడానికి ఇబ్బంది పడుతున్నారు. దీంతో విధి లేక షాదీ మహల్ ముందున్న ఖాళీ స్థలంలో షామియానాలు వేసుకుంటున్నారు. వంటావార్పు ఆరుబయట చేసుకుంటూ తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సమకూర్చుకుంటున్నారు. ఆర్థిక స్తోమత బాగా ఉన్న వారు ఈ అవస్థలు పడలేక తమ శుభకార్యాల కోసం పీలేరు, గుర్రంకొండ, రాయచోటి ప్రాంతాల్లోని ప్రైవేటు ఫంక్షన్ హాళ్లపై ఆధారపడుతున్నారు. ఇక పేద, మధ్యతరగతి వారు తమ ఇళ్ల వద్దనో, ఊళ్లో ఖాళీగా ఉన్న స్థలాలలో పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. ఈ ఇబ్బందులు తొలగించడానికి విశాలమైన స్థలంలో అత్యాధునిక వసతులతో షాదీ మహల్ నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఎంపీ, ఎమ్మెల్యే అనేక సందర్భాల్లో హామీ ఇచ్చారని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలన ముగిసిపోతున్నా దాని గురించి పట్టించుకోలేదని వాపోతున్నారు.



గుర్రంకొండలో...

ముస్లిం జనాభా 10 వేలకు పైగా ఉన్న గుర్రంకొండలో ఇప్పటి వరకు షాదీ మహల్ నిర్మాణం జరగలేదు. నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాని నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసినా స్థలం లేకపోవడంతో నిర్మాణం ప్రారంభం కాలేదు. ఆ తరువాత వచ్చిన ప్రజాప్రతినిధులు దాని గురించి పట్టించుకోకపోవడంతో ఆ నిధులు వెనక్కు వెళ్లిపోయాయి. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత షాదీ మహల్ కట్టిస్తామని ఎంపీ, ఎమ్మెల్యేలు పలుమార్లు ప్రకటించినా అవి కార్యరూపం దాల్చలేదు. దీంతో గుర్రంకొండలోని ముస్లింలు ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను ఆశ్రయిస్తున్నారు.



పీలేరులో నిర్మాణాలు చేపట్టక ఖాళీగా ఉన్న షాదీ మహల్ స్థలం



స్థలం సరిపోక కలకడ షాదీ మహల్‌లో షామియానా వేసుకున్న ప్రజలు



శిథిలావస్థలో వాల్మీకిపురం షాదీ మహల్

వాల్మీకిపురంలో...

వాల్మీకిపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో 20 ఏళ్ల క్రితం షాదీ మహల్ నిర్మించారు. 20 ఏళ్లు గడిచినా షాదీ మహల్‌లో తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో చాలా మంది ప్రైవేటు కల్యాణమండపాల్లో పెళ్లిళ్లు చేసుకుంటున్నారు.

కలికిరిలో...

23 ఏళ్ల క్రితం కలికిరిలో నిర్మించిన షాదీ మహల్ ప్రస్తుత అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. దానిని విస్తరించడానికి స్థలం లేకపోవడంతో మరోచోట కొత్త షాదీ మహల్ నిర్మిస్తామని అధికార పార్టీ నేతలు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం అందులో చిన్న చిన్న ఫంక్షన్లు మాత్రం అరుదుగా జరుగుతున్నాయి.

జన కేతనం

క్వారీ లాక్కుని కరెంటు బిల్లూ కట్టకుండా..



జనార్ధన్‌నాయుడు

కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు చెందిన జనార్దన్ నాయుడికి పలమనేరు మండలం నెల్లిపట్ల వద్ద క్వారీ ఉంది. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన వెంకటేగౌడ దాన్ని ఆక్రమించుకున్నారు. 'అధికారాన్ని అడ్డం పెట్టుకుని, సీఎం జగన్ పేరు చెప్పుకొని నా క్వారీని వెంకటేగౌడ లాక్కున్నారు. అందులోని యంత్రాలు కొనుగోలు చేసినట్లు రూ.1.48 కోట్లకు అగ్రిమెంటు రాయించుకున్నారు. రూ.37 లక్షలు, రూ.5 లక్షలకు చెక్కులు ఇచ్చారు. రూ.37 లక్షల చెక్ బౌన్స్ అయింది. కేసు కోర్టులో నడుస్తోంది. రూ.5 లక్షల చెక్ కూడా బౌన్స్ అయింది. దీనికి సంబంధించి రూ.4 లక్షలు వేరేవాళ్ల ద్వారా సెటిల్ చేశారు. రూ.48 లక్షల కరెంటు బిల్లు బకాయి ఉందని నాకు నోటీసులు వస్తున్నాయి. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాను' అని జనార్దన్ నాయుడు ఆవేదన వ్యక్తంచేశారు.

పలమనేరు నియోజకవర్గానికి సరిహద్దు కర్ణాటక రాష్ట్రం. ఇసుక, మట్టి, ఎర్రచందనం, పశువుల కబేళాలు, బియ్యం.. అక్రమ రవాణాకు గేట్‌వేగా పలమనేరును మార్చేశారు. ఇందులో ప్రతి దానికీ వైసీపీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు కచ్చితంగా వాటా ఇవ్వాల్సిందేనన్న ప్రచారం జోరుగా ఉంది. ఒక్క ఇసుక అక్రమ రవాణా కమీషన్లే ఈ ఐదేళ్లలో రూ.వంద కోట్ల వరకు ఉంటుందని విపక్షాలు అంటున్నాయి. గత ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన పది హామీల్లో ఒక్కటీ అమలు చేయకుండా రికార్డు సృష్టించారు. అధికారంలో ఉండి.. మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడే ఇలా వ్యవహరించిన వెంకటేగౌడ.. రెండోసారి గెలిస్తే నియోజకవర్గాన్ని ఇంకేం చేస్తారోనని అక్కడి ప్రజలు అంటున్నారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

అవినీతి అనకొండ!



- ఇసుక, మట్టి, భూమి, క్వారీలను వదలరు
- అక్రమ రవాణా ఏదైనా కమీషన్లు చేరాల్సిందేనట
- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తీరుపై విమర్శలు
- ఒక్క హామీనీ నెరవేర్చని ఎమ్మెల్యేగా రికార్డు

మీకు మళ్లీ ఓటెందుకెయ్యాలి?



కర్ణాటక సరిహద్దు ప్రాంతం నాలుగు రోడ్ల సమీపంలో ఇసుక డంప్ - పలమనేరు కేటిల్ ఫాం వద్ద కౌండిన్య నదిలో ఇసుక తవ్వకాలు

ఇసుక అక్రమ రవాణాలో రూ.వంద కోట్లు!

పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేట చెరువు (మాడీచెరువు), గంగవరం మండలంలోని దండపల్లి చెరువు, ఆయా మండలాల్లో ప్రవహించే కౌండిన్య నదీ పరివాహక ప్రాంతాల నుంచి పగటి పూట ఇసుకను తోడేసి కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని నాలుగు రోడ్ల వద్ద డంప్ చేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రిళ్లు కర్ణాటకకు తరలిస్తారు. కర్ణాటకలో ఒక్కో టిప్పర్ రూ.60 వేలకు అమ్ముకుంటున్నారు. ఇలా నియోజకవర్గం నుంచీ కర్ణాటకకు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోంది. వీరంతా ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపణలున్నాయి. ఒక్కో టిప్పర్‌కు రూ.20 వేలు చొప్పున వీరు ఎమ్మెల్యేకి కప్పం కడతారని, తద్వారా ఐదేళ్లలో ఆయన రూ.వంద కోట్లు సంపాదించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే, ఈ ప్రాంతం నుంచి పశువుల కబేలాలు, మట్టి, బియ్యం, ఎర్రచందనం వంటివి అక్రమ రవాణా నుంచీ ఎమ్మెల్యేకు కమీషన్లు అందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఇందిరమ్మ కాలనీలో పట్టాల అమ్మకం



పలమనేరు పట్టణ పరిధిలోని గంటావూరులో 2007లో అప్పటి సీఎం వైఎస్సార్ సుమారు 8 ఎకరాల్లో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటుచేసి రెండు వేల మందికి పట్టాలిచ్చారు. అక్కడ సగం మంది నిర్మాణాలు చేపట్టకుండా వదిలేశారు. స్థానికంగా ఇద్దరు మండల స్థాయి మైనార్టీ నాయకులు ఆ కాలనీలో మకాం వేసి ఖాళీ స్థలాలకు ఫేక్ పట్టాల్ని తయారుచేసి అమ్ముకున్నారు. ఒక్కో పట్టాకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసి.. రూ.కోట్లలో వెనకేసుకున్నారు. ఇందులో ఎమ్మెల్యేకు కూడా వాటా వెళ్లినట్లు సమాచారం.

పెద్దఎత్తున గంజాయి, కర్ణాటక మద్యం

నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో గంజాయి లభ్యత, వాడకం విపరీతంగా పెరిగిపోయింది. పోలీసుల దాడుల్లో వందల కేజీల్లో గంజాయి దొరుకుతోంది. సమీపాన ఉన్న కర్ణాటక నుంచి మద్యం టెట్రా ప్యాకెట్లను తెచ్చుకుని వైసీపీ నాయకులు బెల్ట్ షాపుల్లో పెట్టి అమ్ముకుంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఈ మద్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. రోజుకు రూ.2 లక్షలు, నెలకు రూ.60 లక్షల అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు అంచనా. గంజాయి, మద్యం కారణంగా స్థానిక యువత పక్కదారి పడుతున్నారు.

స్థలం కనిపిస్తే కబ్జాకు యత్నం

నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనుచరులు రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఎప్పటికప్పుడు టీడీపీ శ్రేణులు గుర్తించి అడ్డుకున్నారు. పలమనేరు జవిలి వీధిలో మత్స్య శాఖ స్థలాన్ని ఆక్రమించుకుని, తమ వారికి కేటాయించేందుకు ప్రయత్నించారు. దీనిని టీడీపీ శ్రేణులు అడ్డుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడారు.

- మదనపల్లె రోడ్డులో టీడీపీ ప్రభుత్వం బీసీ భవన్‌కు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. మాజీ మంత్రి అమర్ సమక్షంలో తెలుగు తమ్ముళ్లు తిరగబడడంతో ఈ రోజు ఆ స్థలం మిగిలి ఉంది.
- వి.కోటలో ఉర్దూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ నిర్మాణానికి టీడీపీ కేటాయించిన రూ.కోట్ల విలువ చేసే స్థలాన్నీ కబ్జాకు యత్నించారు. టీడీపీ శ్రేణులు అడ్డుకోగా.. అమరనాథరెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో వారి ఆక్రమణ ఆగింది.
- గంగవరం మండలం మదనపల్లె ప్రధాన రహదారిలో ఇటీవల వైసీపీ నాయకులు అక్రమ పట్టాలతో రూ.కోట్ల విలువ చేసే స్థలాన్ని కొట్టేయాలని చూశారు. టీడీపీ నాయకుల చొరవ.. అధికారులకు ఫిర్యాదు చేయడంతో అది ప్రభుత్వ స్థలమంటూ బోర్డులు ఏర్పాటు చేశారు.


మత్స్యశాఖ స్థలాన్ని ఆక్రమించేందుకు తవ్వారిలా.. (ఫైల్ ఫొటో)

- పలమనేరు నడిబొడ్డున ఉన్న శివాలయ భూముల్ని బైరెడ్డిపల్లెకు చెందిన వైసీపీ నేత, అనుచరులు 99 ఏళ్లకు లీజుకు తీసుకున్నారు. ఇప్పుడు అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అద్దెకు ఇచ్చారు.

మహిళా అధికారితో దురుసు ప్రవర్తన

వి.కోటలో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తనిఖీలు చేస్తుండగా, వైసీపీ నాయకులు గ్రానైట్ రాళ్లను సరఫరా చేశారు. ఆమె బిల్లులు అడిగితే ఇవ్వలేదు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే కల్పించుకుని రాళ్ల వాహనాన్ని పంపాలని అడిగ్గా మహిళా అధికారి వినలేదు. దీంతో ఆమె పట్ల ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించారు. ఆమె సిబ్బంది మీద దాడి చేశారు. ఆ మహిళా అధికారి ఎమ్మెల్యే మీద కేసు పెట్టేందుకు ప్రయత్నించగా, రాజీ చేశారు.

నిరుపేదలను పీడించారు

పలమనేరు పట్టణంలో ఎంబీటీ రోడ్డు పక్కన దశాబ్దాల కాలంగా పేదలు చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వాటిని నిబంధనల పేరుతో తొలగించి తమ వారికి కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే మనుషులు అధికారుల మీద ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ పేదలు రూ.లక్షలు ఖర్చు చేసి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాల్సి వచ్చింది.



ముస్లిం మనోభావాలు దెబ్బతీసి..

పలమనేరులోని మర్కస్ మసీదుల రూముల్లో దశాబ్దాలుగా దుకాణాలున్నాయి. ఆ అద్దెలతో పట్టణంలోని ఏడు మసీదుల నిర్వహణ జరుగుతోంది. నిబంధనల పేరుతో అధికారుల్ని పంపించి ఆ రూముల్ని పడగొట్టేశారు. ట్రాఫిక్ లేని ఈ ఏరియాలో ఉన్న ఈ రూముల్ని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇప్పుడు ఇలా నోటీసులివ్వకుండా కొట్టేయడంతో ముస్లింలు అవమానంగా భావిస్తున్నారు.

→ మర్కస్ గదుల తొలగింపు (ఫైల్ ఫొటో)

1500 గోవుల్ని అమ్మేశారు!

దేశవాళీ ఆవుల సంతతి ఉత్పత్తి కోసం గత ప్రభుత్వం పలమనేరులో గోశాలను ఏర్పాటుచేసింది. సుమారు 1500కు పైగా గోవుల్ని ఇక్కడి పెట్టి.. వాటి పాలను టీటీడీకి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. వైసీపీ వచ్చాక అక్కడి గోవుల్ని ప్రకృతి వ్యవసాయం పేరుతో రైతులకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పి.. బయటి ప్రాంతాల రైతులకు అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పుడు షెడ్లన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. చాలామంది ఉపాధి కోల్పోయారు.



అడవిని తలపిస్తున్న నగరవనం




పలమనేరు పట్టణవాసులు సాయంత్రం వేళ సేద తీరేందుకు టీడీపీ ప్రభుత్వం నగరవనాన్ని ఏర్పాటుచేసింది. టీడీపీకి మంచి పేరు వస్తుందన్న దురుద్దేశంతో దాని నిర్వహణను ఎమ్మెల్యే వెంకటేగౌడ గాలికొదిలేశారు. ఇప్పుడు అది అడవిని తలపిస్తోంది. పట్టణ ప్రజలకు ఆహ్లాదం లేకుండా పోయింది.

పలమనేరు ప్రజల చెవిలో వెంకటేగౌడ పూలు

ఎన్నికల ముందు ఇచ్చిన పది హామీల్లో ఒక్కదానినీ ఎమ్మెల్యే అమలు చేయకపోవడం.. కనీసం కదలిక కూడా లేకపోవడం ఓ రికార్డుగా విపక్షాలు వ్యాఖ్యానిస్తుంటాయి.

హామీ: పలమనేరును మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేస్తా.
అమలు తీరు: అలాంటిదేమీ జరగలేదు.
హామీ: పలమనేరులో ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇప్పిస్తా.
అమలు తీరు: ఐదేళ్లయినా పట్టించుకోలేదు.
హామీ: టమోటా రైతుల కోసం కోల్డు స్టోరేజ నిర్మిస్తాను.
అమలు తీరు: ఈ దిశగా ఒక అడుగూ పడలేదు.
హామీ: టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తా.
అమలు తీరు: దీని అమలుకు ఏ మాత్రం చొరవ చూపలేదు.
హామీ: మూడు దశాబ్దాలుగా ఉన్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.
అమలు తీరు: ఒక అడుగూ ముందుకు పడలేదు. పంటపొలాలపై ఏనుగుల దాడితో రైతులు విపరీతంగా నష్టపోతున్నారు.
హామీ: పట్టుగూళ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు కిలోకు రూ.50 ప్రోత్సాహకంగా ఇప్పిస్తాను. మూతపడిన పట్టు రీలింగ్ కేంద్రాన్ని పునఃప్రారంభిస్తాను.
అమలు తీరు: ఈ హామీనే మరచిపోయారు.


హామీ: పలమనేరు పట్టణానికి ఆనుకొనే ఉన్న పెద్దచెరువులో మురుగునీరు చేరకుండా మళ్లించి అభివృద్ధి చేస్తా.
అమలు తీరు: ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదు.

హామీ: బైరెడ్డిపల్లెలోని కైగల్ నది వద్ద రిజర్వాయర్ నిర్మిస్తాను.
అమలు తీరు: ప్రాజెక్టు ఊసే లేదు.
హామీ: హంద్రీనీవా జలాలను పలమనేరుకు తీసుకొచ్చి తాగు, సాగు నీటి సమస్య లేకుండా చేస్తాను. **అమలు తీరు:** ఈ దిశగా ఏ పనీ జరగలేదు.

హామీ: పలమనేరు సమీపంలోని కాలువపల్లి వద్ద వైఎస్సార్ జలాశయానికి అనుబంధంగా గంగన్న శిరస్సు ప్రాజెక్టు నిర్మిస్తాను. తద్వారా పట్టణ ప్రజలకు తాగు నీటి సమస్యే లేకుండా చేస్తాను.
అమలు తీరు: అబ్బే.. దీన్నీ పట్టించుకోలేదు.

కరోనా సమయంలోనూ పబ్లిసిటీ పిచ్చి

కరోనా లాక్‌డౌన్ సమయంలో వి.కోట మండలం భారత్‌నగర్‌లో ఓ బ్రిడ్జిని నిర్మించగా, ఎమ్మెల్యే పెద్దఎత్తున జనాలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. కరోనా కారణంగా ప్రజలు బయటికి రాకూడదని నిబంధన ఉన్నా లెక్కచేయకుండా ప్రారంభించడంతో మీడియాలో కథనాలు వచ్చాయి. దీంతో ఎమ్మెల్యే మళ్లీ ఆ ప్రాంతానికి వచ్చి హంగామా చేసి, మీడియా వాళ్లను దారుణంగా తిట్టారు. జాతీయ స్థాయిలో ఈయన తీరు గురించి మీడియా తప్పు పట్టింది.

మోసం గురూ

- విద్యుత్ సబ్ స్టేషన్లు, ఆస్పత్రులు, వెలుగు కార్యాలయాలు, మున్సిపాలిటీల్లో చిన్నపాటి ఉద్యోగాలిప్పిస్తామని వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు కొందరు యువత నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఎవరైనా నిలదీస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి దబాయించేశారు.
- వి.కోట మండలానికి చెందిన ఎమ్మెల్యే అనుచరుల్లోని ఇద్దరు నాయకులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పేరుతో గ్రానైట్ వాహనాల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి.
- ఇటీవల పుంగనూరులో ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసి, పలమనేరు డిపో నుంచి చాలా బస్సుల్ని అక్కడికి తరలించేశారు. అయినా ఎమ్మెల్యే ప్రేక్షక పాత్ర పోషించారే తప్ప ఏం చేయలేకపోయారు.
- బైరెడ్డిపల్లె మండలానికి చెందిన ఎంపీటీసీ, ఎమ్మెల్యే అనుచరుడు అభినవ్ ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు.
- అలాగే ఆలపల్లి సర్పంచి రమణారెడ్డి నుంచి అగస్తీ పెట్రోల్ బంకు వద్ద రూ.3.50 లక్షల కర్ణాటక మద్యాన్ని ఎన్నికల స్క్వాడ్ స్వాధీనం చేసుకున్నారు.
- రైతుల కోసం గత ప్రభుత్వం పలమనేరు కేటిల్ ఫాం వద్ద రైతు శిక్షణా కేంద్రం- వసతి గృహాన్ని రూ.89 లక్షలతో ఏర్పాటుచేసింది. ఇప్పుడు దాన్ని పట్టించుకునే వారే లేరు.

● ఇంటి పోరు

బావ, మరదలు 'సై'




గంగాధరనెల్లూరు నియోజకవర్గం అసెంబ్లీ బరిలో మరదలుతో బావ పోటీ పడుతున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి వైసీపీ నుంచి పోటీలో ఉండగా, ఆయన మేనల్లుడు రమేష్‌బాబు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కొంత కాలం కిందటి దాకా వీరంతా ఒక గూటి పక్షులే. ఏమైందో ఏమోగానీ మేనమామతో విభేదించిన రమేష్‌బాబు వైసీపీని వీడి వెళ్లిపోయారు. మామ మీద అనేక ఆరోపణలు కూడా చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని మరదలును సవాల్ చేస్తున్నారు. ఇంకో విశేషం ఏమిటంటే జీడీ నెల్లూరు నుంచి తలపడుతున్న టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ సహా ముగ్గురిదీ కార్వేటినగరం సొంత మండలం కావడం.

- వెదురుకుప్పం

చిత్తూరు అసెంబ్లీ ఓటర్లు 1955లో 59,073.. 2024లో 2,00,822

● మీకు తెలుసా?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1955లో ఏర్పడిన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 59,073 మంది ఓటర్లు ఉన్నారు. ఈ 69 ఏళ్ల చరిత్రలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి. తాజాగా 15వ సారి (మే 13న) జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత ఓటర్ల సంఖ్య 2,00,822కి చేరింది. 1972 తర్వాత నుంచి లభ్యమైన ఓటర్ల వివరాల్లో పురుషులే 1999వరకు ఎక్కువగా ఉండగా, ఆ తర్వాత 2004 నుంచి మహిళా ఓటర్ల ప్రభంజనం మొదలైంది.

- చిత్తూరు కలెక్టరేట్

నా ఎన్నికల ఖర్చు రూ.3500

● మా రోజుల్లో..



పలమనేరు నుంచి 1967లో స్వతంత్రపార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు నా ఎన్నికల ఖర్చు.. అక్షరాలా 3500 రూపాయలు అని స్వాతంత్ర్య సమరయోధుడు టి.సి. రాజన్ గుర్తు చేసుకున్నారు. 'అప్పట్లో నామినేషన్ కోసం రూ.250 డిపాజిట్టును నా సోదరుడే చెల్లించాడు. అప్పట్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా పార్టీపైన అభిమానం ఉన్న వారు.. నా పరిచయస్తులు, మోతుబరి రైతులు విరాళాలు ఇచ్చారు. ఆ మొత్తమే రూ.3500. ఈ మొత్తం కూడా ప్రచారానికి వెళ్లినప్పుడు నాతో వచ్చే వారికి కొన్ని చోట్ల భోజన ఖర్చులు, టీ ఖర్చులకు ఖర్చు చేశా. ఆనాడు ప్రజలు నీతికి నిజాయితీకి, సేవాదృక్పథం ఉన్న వారికి ప్రాధాన్యం ఇచ్చేవారు. నేడు కులాలు, ప్రాంతాలు, మతాలు, వర్గాలుగా విడిపోయి.. అభ్యర్థుల డబ్బులకు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి వచ్చింది. అందువల్లే ప్రజాస్వామ్యానికి మనుగడ లేకుండా పోతోంది' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

- పలమనేరు

గర్భిణిని కాలితో తన్నడం దుర్మార్గం


కళ్యాణిని పరామర్శిస్తున్న దాసరిపల్లె జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మే 6:సమస్యలపై అడిగినందుకు నిండు గర్భిణిపై దాడి చేసి కాలితో తన్నడం దుర్మార్గమని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి అన్నారు. మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కళ్యాణిని సోమవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ గూండాలు గర్భిణిపై ఇంత కర్కోటంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని పోలీసు వ్యవస్థను పూర్తిగా చేతుల్లో పెట్టుకుని అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులకు తెగబడుతున్నారన్నారు. అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు.

గర్భిణిపై దాడి కేసులో వైసీపీ నాయకులపై కేసు నమోదు

ములకలచెరువు, మే 6: ములకలచెరువు మండలం వేపూరికోట పంచాయతీ కుటాగుల్లోళ్లపల్లెలో నిండు గర్భిణిపై వైసీపీ నాయకులు చేసిన దాడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గర్భిణి భర్త మల్లికార్జున ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదైంది. గర్భిణి కళ్యాణి భర్త ఫిర్యాదు మేరకు సర్పంచ్ భర్త సుదర్శన్‌రెడ్డి, నాయకులు మల్‌రెడ్డి, భానుప్రకాష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి

పీలేరు, మే 6: ఇచ్చిన అప్పు వసూలుకు వెళ్లిన వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో శవమై దొరికిన సంఘటన సోమవారం కేవీపల్లె మండలంలో వెలుగుచూసింది. కుటుంబసభ్యుల కథనం మేరకు కేవీపల్లె మండలం తిమ్మాపురం పంచాయతీ పెద్దకమ్మపల్లెకు చెందిన వక్కలగడ్డ పెద్దశ్రీరాములు(85) అదే పంచాయతీ అడవికంపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌కు మూడేళ్ల క్రితం రూ.40 వేలు అప్పుగా ఇచ్చాడు. చంద్రశేఖర్ ఎంతకీ తీసుకున్న అప్పు తీర్చకపోవడంతో అతని వద్ద ఎలాగైనా డబ్బులు వసూలు చేసుకుని వస్తానని కుటుంబసభ్యులకు తెలిపి ఆదివారం ఇంటి నుంచి అడవికంపల్లెకు బయలుదేరాడు. చీకటిపడ్డా అతను ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన అతని కొడుకు చిన్నయ్య నాయుడు, మనవడు పవన్ కుమార్ అతని కోసం వెతుక్కుంటూ చంద్రశేఖర్ ఇంటి వద్దకు వెళ్లి విచారించగా, చంద్రశేఖర్‌తోపాటు అతని కుటుంబసభ్యులు వారిద్దరిపై దౌర్జన్యానికి పాల్పడ్డమే కాకుండా తమ ఇంటి మీదికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారంటూ కేవీపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన వారు స్వగ్రామానికి తిరిగి వచ్చి పెద్దశ్రీరాములు నడిచి వెళ్లిన మార్గంలో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో చంద్రశేఖర్‌కు చెందిన పొలం వద్ద పెద్దశ్రీరాములు విగతజీవుడిగా కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కలకడ సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని పెద్దశ్రీరాములు మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పు అడిగాడన్న ఉక్రోషంతో చంద్రశేఖర్, అతని కుమారులు రుద్రయ్య, శివ కలిసి తమ తాతను హత్య చేశారని పెద్దశ్రీరాములు మనవడు పవన్ తెలిపారు.

ఓటర్లను ప్రలోభపెట్టిన వారిపై కేసు నమోదు

మదనపల్లె టౌన్, మే 6: మదనపల్లెలో పోస్టల్‌బ్యాలెట్ పోలింగ్ సందర్భంగా సోమవారం ఓటర్లను ప్రలోభపెట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ ఉజాల వలీబషు తెలిపారు. పోస్టల్‌బ్యాలెట్ ఓటర్లను కొంత మంది నగదు ఇచ్చి ప్రలోభపెట్టినట్లు మీడియాలో వార్తలు వచ్చాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చట్టప్రకారం కేసు నమోదు చేశామన్నారు. సమగ్ర విచారణ జరిపి నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

మైనారిటీలకు వైసీపీ చేసిందేమి లేదు

● హిందూపురం మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్‌అహ్మద్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ అహ్మద్

మదనపల్లె టౌన్, మే 6: వైసీపీ ప్రభుత్వం 58 నెలల పాలనలో ముస్లీం మైనారిటీలకు చేసిందేమి లేదని హిందూపురం మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్‌అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుభాష్‌రోడ్డులోని మదనపల్లె టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఐదేళ్లుగా బీజేపీతో అంటకాగిన వైసీపీ సీఏఏ, ఎన్‌ఆర్‌సీ బిల్లులకు ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో బీజేపీని తిట్టిపోస్తూ ముస్లీం మైనారిటీలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. విదేశాల నుంచి వలస వచ్చే మైనారిటీలకు మాత్రమే సీఏఏ వర్తిస్తుందని, మన దేశంలో ఉన్న మైనారిటీలకు ఈ బిల్లుతో ఎలాంటి నష్టం జరగదన్నారు. వైసీపీలో ఉంటూ అక్కడ తనకు జరిగిన అవమానం తట్టుకోలేక బయటకు వచ్చేశానన్నారు. చంద్రబాబు పాలనలోనే ముస్లీం మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్‌డీఏ పొత్తుతో కూటమికి వస్తున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మదనపల్లెలో ముస్లీం మైనారిటీ ల అభివృద్ధికి, వక్ఫ్ భూముల రక్షణకు షాజహాన్‌బాషాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వాలే అధికారం చేపడతాయని జోస్యం చెప్పారు. కార్యక్ర మంలో షాజహాన్‌బాషా, జనసేన నాయకుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..ప్రజాసేవకు అవకాశం కల్పించండి


ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, మే 6: ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించి ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పించాలని తంబళ్లపల్లె టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. తంబళ్లపల్లెలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, తంబళ్లపల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే నా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ ఆశీర్వదించి ప్రజాసేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ఆయన కోరారు. విజయ సంకల్పయాత్రలో బాగంగా సోమవారం జయచంద్రారెడ్డి కూటమి నాయకులతో కలసి రెడ్డికోట పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుకు ఓటేసి ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేరిశీన, యూనిట్ ఇన్‌చార్జ్ రెడ్డప్ప, పద్మనాభరెడ్డి, గురునాథరెడ్డి, మదన, శ్రీనివాసులు, సోముశేఖర్, రేపనబాబు, జయరాంరెడ్డి, నారాయణరెడ్డి జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: ఎన్నికల్లో ప్రజలందరు సైకిల్ గుర్తుకుఓటు వేసి తంబళ్లపల్లె నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి అన్నారు.మండలంలోని పులికల్లు గ్రామంలోని గుడ్డంపల్లె, సిపిపల్లె, కమ్మవారిపల్లె గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు కలసి విజయ సంకల్ప ప్రచార యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. పులికల్లు మాజీ సర్పంచ్ కట్టా వెంకట్రమణ నాయుడు, కట్టా సురేంద్ర నాయుడుల అధ్వర్యంలో సీపీ పల్లెకు చెందిన పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా జయచంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెనమల వెంకట్రమణ, రామమూర్తి, తిరుమల శెట్టి పెద్దన్న, తిరుమల శెట్టి నారాయణ, వెనమల రమేష్, వెనమల చంద్రశేఖర్, తిరుమల శంకర, తిరుమలశెట్టి రాజగోపాల్, తిరుమలశెట్టి లలితమ్మ, వెనమల సునీత ఉన్నారు.

మదనపల్లెలో వర్షం

మదనపల్లె అర్బన్, మే 6: మదనపల్లెలో సోమవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురిసింది. ఐదు రోజులుగా అధిక ఉష్ణోగ్రత, ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఎండ వేడిమికి తట్టుకలోలేకపోతున్న సమయంలో వర్షం కురవడంతో ప్రజలకు కొంచెం ఉపశనం కలిగించింది. అకాల వర్షానికి పట్టణంలో రోడ్డుపై వర్షనీరు పారింది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉరుముల, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కారణంగా పట్టణంలో రెండుచోట్ల చెట్లు విరిగి రోడ్డుకు అడ్డుగా పడ్డాయి. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలి గింది, వర్షానికి గంటకుపైగా విద్యుత్‌లేక పట్టణం అంధ కారంలో ఉండిపోయింది.

పీలేరులో జోరు వాన

పీలేరు, మే 6: పీలేరులో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాత్రి 7.30 నుంచి 9.30 గంటల వరకు మంచి వర్షం కురియడంతో నెల రోజులుపైగా ఎండ వేడిమితో అల్లాడిన మండల ప్రజలకు కాస్తంత ఉపశమనం కలిగించింది.

ప్రశాంతంగా రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

మదనపల్లె టౌన్, మే 6: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో భాగంగా సోమవారం రెండోరోజున వందశాతం ఓట్లు పోలయ్యాయి. స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమర్జెన్సీ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించారు. మదనపల్లె నియోజకవర్గంలో మొత్తం 676 పోస్టల్ ఓట్లు ఉండగా అందరు వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్, అబ్జర్వర్ కవిత పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆర్‌వో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌లు వినియోగించుకోని ఉద్యోగులు స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో మంగళ, బుధవారాల్లో పోస్టల్ ఓట్లు వేసుకోవచ్చన్నారు.

కురబలకోటలో: తంబళ్లపల్లె నియోజకవర్గానికి సంబంధించి రెండో రోజున పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని అంగళ్ళు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 1504 మంది ఓటర్లకు గానూ మొదటి రోజున 998 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, రెండో రోజున 495 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల అబ్జర్వర్ కవిత తనిఖీ చేసి ఓటర్లకు ఎటువంటి ప్రలోభాలు లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. కాగా ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

పీలేరులో: పీలేరులో పోస్టల్ ఓటింగ్ ప్రక్రియలో రెండవరోజైన సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 805 మంది ఉద్యోగులకుగాను 602 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో ఆది, సోమవారాల్లో మొత్తం 2507 మందికిగాను 2304(91.90 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగిలిన వారు మంగళ, బుధవారాల్లో పీలేరు తహసీల్దారు కార్యాలయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పీలేరు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తెలిపారు. పోలింగ్ తీరును టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి తనయుడు నల్లారి అమరనాథరెడ్డి పరిశీలించారు. కేంద్ర ఎన్నికల పరిశీలకులు కవితా ఎస్.మన్నికర్, దిల్ నవాజ్ అహ్మద్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. తలపుల గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని వారు సందర్శించారు.

భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

బి.కొత్తకోట, మే6: బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఆలేటిపల్లె వద్ద భారీస్థాయిలో కర్ణాటక మద్యాన్ని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మద్యం నిల్వ ఉన్నట్టు సమాచారం అందడంతో సీఐ సూర్యనారాయణ తమ సిబ్బందితో ఆలేటిపల్లెకు చేరుకొని రైతు చెంద్రాయుడు కి చెందిన వ్యవసాయ పొలంలో వున్న వేరశనగ గడ్డివాము కింది భాగంలో 8సంచులలో దాచివుంచిన 38 బాక్సులను కనుగొన్నారు. ఈ బాక్సులలో ఉన్న 90ఎంఎల్ 3642 టెట్రాప్యాకెట్లు ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.1,45,810 గా భావిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో పంపిణీ చేసేందుకు ముందస్తుగా నిల్వవుంచారా? .లేక అక్రమంగా వ్యాపారం చేసే వారిపనా అనే విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లు పూర్తి

కలికిరి, మే 6: ప్రధాని మోదీ సభకు హాజరయ్యే ప్రజల కోసం పెద్ద ఎత్తున సౌకర్యాలు కల్పించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ తెలిపారు. సోమవారం సాయి లోకేష్ ఇతర నాయకులతో కలిసి మోదీ సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 600 బస్సులు, వెయ్యి కార్లకు పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశామని లక్ష మంది పైబడి ప్రజలు సభకు హాజరయ్యేందుకు సిద్ధంగా వున్నట్లు సమాచారం వుందన్నారు. రామ మందిరం ప్రారంభించేందుకు కృషి చేసిన ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలని కూడా పలువురు ఉత్సాహంగా వున్నట్లు తెలిపారు. ప్రధాని భద్రత కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు.

ఎన్‌డీఏను ఆదరించి అభివృద్ధికి తోడ్పడండి

● మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

మదనపల్లి అర్బన్ , మే 6 : సార్వత్రిక ఎన్ని కల్లో ఎన్‌డీఏ అభ్యర్థులను చేనేత కార్మికులు ఆదరించి అభివృద్ధికి తోడ్పడాలని. మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారికిరణ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం బీజేపీ నేత భువనేశ్వర్‌సత్య ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలోని ఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికల కోసం నీరుట్టువారిపల్లెలో తయారు అయ్యే పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన, దోపిడీ రాజ్యం సాగుతోందని, ప్రజాసంక్షేమం ఏమాత్రం లేదని ఆరోపించారు. ఏపీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు రాటకొండబాబురెడ్డ, సీటకంఠ, రాఖిశెట్టి రామచంద్ర, అంజనేయులు కమలమరికృష్ణ. సొసైటీ రామ,చంద్ర, ఆర్ రత్న, మోడెం సిద్దప్ప బీజేపీ నేతలు చల్లపల్లె నరసింహారెడ్డి, బీజేపీ వెంకటేశ్. జనసేన నాయకులు రాందాఆస్‌చౌదరి, జంగాల శివరాం, దారంఅనిత, అడపా సురేంద్ర, బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు, చేనేత సంఘాల నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధి కోసం ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించండి


రోడ్‌షోలో కూటమి అభ్యర్థులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, జయచంద్రారెడ్డి

పెద్దమండ్యం, మే 6: అభివృద్ధి కోసం సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించాలని రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు కోసం సోమవారం పెద్దమండ్యం మండలంలో కూటమి అభ్యర్థులు తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, సినీ నటుడు సాయికుమార్, రాష్ట్ర బీజేపీ సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డిలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రజా సంక్షేమం, ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం రాజంపేట ఎంపీగా మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్‌ఎం పర్వీన్‌తాజ్, జిల్లా టీడీపీ బీసీ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు జి. వెంకటరమణ, సీడ్ మల్లికార్జున, నియోజవర్గం జనసేన ఇన్‌చార్జ్ సాయినాధ, పార్లమెంటరీ బీజేపీ ప్రధాన ప్రచారకర్త నల్లారి నీరూప్ కుమార్‌రెడ్డి, , మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనసేన అధ్యక్షుడు శంకర, నాయకులు విశ్వనాధరెడ్డి, సిద్దవరం ప్రసాద్, రమేష్ నారా శ్రీనివాసులుమండల టీడీపీ, జనసేన బీజేపీ మండల సమన్వయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో:మండలంలో రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ సంపాదనతోనే ఇంతవాడయ్యాడని ఆరోపించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా కమలం గుర్తుపై తనకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై షాజహాన్‌బాసాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డెప్ప, బీసీ సాధికార సమితి అధ్యక్షుడు లక్ష్మన్న, టీడీపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, మల్లప్ప, వెంకటరమణ, సుధాకర్‌రావు, మురళి, చిన్నబాబు, చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కూటమిని ఆదరించి.. గెలిపించండి


అరిగెలవారిపల్లెలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

గుర్రంకొండ, మే 6:సార్వత్రిక ఎన్నిక ల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి.. గెలిపించాలని పీలేరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తరిగొండ, మర్రిపాడు, టి.రాచపల్లె, రామా పురం, శెట్టివారిపల్లె, మర్రి మాకులప ల్లె, అమిలేపల్లె, టి.పసలవాండ్లపల్లె, అరిగెలవారిపల్లె గ్రామాల్లో సోమవారం ఆయన కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభు త్వం హయాంలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. గ్రామాల్లో ప్రజలు టీడీపీని ఆదరించి గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్‌కుమార్, నౌషాద్ అహ్మద్, మూర్తిరావు, మహాత్మారెడ్డి, నాగేంద్ర, జయసూరి, ప్రదీప్, జ్యోతిరెడ్డి, ఆనంద్, చంద్రబాబు,ఏజాజ్, జయప్రకాశ్, వెంకటక్రిష్ణారెడ్డి, ఆదినారాయణ, వెంకటమమణ, బయ్యారెడ్డి, క్రాంతి, ప్రకాశ్, రెడ్డెప్పరెడ్డి, మేకల చలపతి, శేఖర్, చిన్నప్ప, చలమారెడ్డి, మురళీ, రామ్, దొరస్వామినాయుడు, రెడ్డెప్ప, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు. కలకడ మండలం నడిమిచెర్లకు చెందిన వైసీపీ నాయకులు మోహన్ రాజురెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, జగదీష్‌కుమార్‌రెడ్డిలు మండలంలోని టి.పసలవాండ్లపల్లెలో ప్రచారంలో ఉన్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.

మహిళల కోసమే సూపర్ సిక్స్ పథకాలు


పత్తేగడ పంచాయతీలో ప్రచారం చేస్తున్న తనూజా రెడ్డి

కలికిరి, మే 6: టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరా ల్లాంటివని టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కిశోర్‌కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం ఆమె పత్తేగడ పంచాయ తీకి చెందిన కొర్లకుంట, కురవపల్లె, చింతలవారి పల్లె, మాదిగపల్లె, కొండకావలివారిపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్వంత పంచాయతీలోని ప్రజలు కిరణ్‌కుమార్ రెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి ఓట్లు వేసి పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరారు. మహల్ పంచాయతీలో సోమవారం మాజీ మండల అధ్యక్షుడు నల్లారి ఆనంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నల్లారి సోదరుల గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం

వాల్మీకిపురం, మే 6: రాజంపేట పార్లమెంట్, పీలేరు అసెంబ్లీ నియో జకవర్గాలలో నల్లారి సోదరుల గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్య మని వాల్మీకిపురం మండలం చింత పర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ మహితారెడ్డి పేర్కొన్నారు. సోమవా రం మండలంలోని చింతపర్తి పం చాయతీలోని ఎర్రగుంట్లబావి, మేకల వారిపల్లె, రాములవారిపల్లె, చారా వాండ్లపల్లె, తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై, పీలేరు ఎమ్మె ల్యే అభ్యర్థిగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమాలలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ద్వారకనాథరెడ్డి, నాయకులు శేషాద్రి రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మద్దెల గిరిబాబు, భాస్కర్‌రెడ్డి, గుర్రెడ్డి చంద్రారెడ్డి, కువైట్ ఆదినారాయణ, గోపి, చికెన్ గిరి, హరి, చిరంజీవి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

తానా సర్వీసు కో ఆర్డినేటర్ లోకేశ్ కొణెదలకు ఘన స్వాగతం

మదనపల్లె టౌన్, మే 6: అమెరికాలోని తానా సర్వీసు కో ఆర్డినేటర్ లోకేశ్ కొణెదలకు టీపీడబ్ల్యూ విభాగం నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం అమెరికా నుంచి మదనపల్లెకు చేరుకున్న లోకేశ్‌కు స్థానిక గంగారపు లేఅవుట్‌లో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబును సీఎం చేయాల్సిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో నవీన్, నిరంజన్‌నాని, ఖాదర్‌ఖాన్, సుధాకర్, రాజేష్, మహేష్, గగన్, కార్తీక్ పాల్గొన్నారు.